జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT


Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

మాస్టర్ కే TV (అంబేడ్కర్ TV) ఛానల్
కావలెను
Senior Anchor
Graphic Designer
Sub-Editor
Marketing Manager
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు
8886656884, 9948725373

సంపుటి 12 సంచిక 216 విశాఖపట్నం | శుక్రవారం 23 ఏప్రిల్ 2021 | 8 పేజీలు | వెల: 5.00

# కామన్ మ్యాన్ నుంచి సెలబ్రిటీ వరకు



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మొదలు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వరకూ రాజు పేద తేడాల్లేవు. అందరికీ కరోనా తన దెబ్బ చవి చూపిస్తోంది. అంతర్జాతీయ సమాజాన్ని కుదిపేసిన కరోనా మొదటి వేవ్ భారత దేశంలోనూ అనేక మంది ప్రముఖులను బలి తీసుకుంది. రెండో వేవ్ లో కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ప్రాణాంతకంగా లేదని మొదట్లో భావించారు. కానీ క్రమేపీ తీవ్రత పెరుగుతోంది. రాజకీయ ప్రముఖులపైనా విరుచుకుపడుతోంది. సాధారణంగా కేసీఆర్ జనజీవనానికి దూరంగానే ఉంటారు. ఫామ్ హౌస్ నుంచి లేదా క్యాంప్ కార్యాలయం నుంచే సమీక్షలు నిర్వహిస్తుంటారు. నిరంతరం సమీక్షలు ఉండవు. అవసరమైన సందర్భాల్లో అత్యవసరమైన విషయాల్లో మాత్రమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటారు. సాధారణ పరిపాలన వ్యవహారాలను ఆయన నిరంతరం మోనిటర్ చేసేదేమీ ఉండదు. అయినా కేసీఆర్ కు కరోనా సోకడం అంటే తీవ్రత ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కమ్ముకుని వస్తోందనే విషయం అర్థమవుతోంది. సాధారణ ప్రజలు మరింత అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. ప్రజల్లోనూ, రాజకీయ పార్టీల్లోనూ అలవిగాని నిర్లక్ష్యం కనిపిస్తోంది. తొలి విడత కరోనా నెమ్మదించిన తర్వాత విశృంఖలమైన స్వేచ్ఛ లభించినట్లు ప్రజలు భావించారు. రాజకీయ పార్టీలు, నేతలు సైతం పూర్తి ఉదాసీనత కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన స్థానిక ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా జాగ్రత్తలను విస్మరించారు. ప్రచారం నుంచి ఓటింగ్ వరకూ యథేచ్ఛగా ప్రవర్తించారు. నిజానికి పట్టణ ప్రాంతాలు తక్కువగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కరోనా తీవ్రత ఈ స్థాయిలో ఉండకూడదు. ఢిల్లీ, ముంబై, కలకత్తా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో జనసమ్మర్థత కారణంగా వ్యాప్తి వేగం ఎక్కువగా ఉంటుంది. ఏదో రూపంలో వ్యాపించి,ప్రజలను కబళిస్తుంది. కానీ 65 శాతం జనాభా గ్రామ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ కంటే అధిక సంఖ్యలో కేసులు నమోదు కావడం స్వయంకృతాపరాధమనే చెప్పాలి. కొన్ని చోట్ల ప్రజలు యంత్రాంగంపై తిరగబడుతున్న వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇవన్నీ పౌరుల్లో లోపించిన క్రమశిక్షణకు అద్దం పడుతున్నాయి. తమ ప్రాణాలకు తామే బాధ్యులం కదా అన్నట్లుగా ప్రజలు ప్రవర్తిస్తున్నారు. అటువంటి వారే రోగ వాహకులుగా మారుతున్నారు. ప్రాణాలకు మించిన విలువైన అవసరం ఏమీ లేదు. అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే కరోనా మరింతగా విజృంభించే అవకాశం కనిపిస్తోంది. తొలి విడత కరోనా విషయంలో చాలా వరకూ కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో వ్యవహరించాయి. లాక్ డౌన్ మొదలు, రవాణా వ్యవస్థ పునరుద్ధరణ వరకూ ఒక పద్ధతి అమలైంది. కానీ ఇప్పుడు రాష్ట్రాలు తమ ప్రత్యేక విదానాలను అమలు చేస్తున్నాయి. దీనిపై భిన్నమైన అభిప్రాయాలున్నాయి. ఆయా రాష్ట్రాల్లో పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం ఉత్తమమనే వాదన ఒకటి. రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థంగా వ్యవహరించలేకపోతున్నాయి. కాబట్టి కేంద్రమే విదివిధానాలను కఠినంగా అమలు చేయాలనేది మరొక వాదన. నిర్ణయం ఏకాభిప్రాయంతో తీసుకుంటున్నారా? రాష్ట్రాలు స్వయం ఆదేశాలు జారీ చేస్తున్నాయా? అన్నది పక్కన పెడదాం. కరోనా కట్టడిలోనూ రాజకీయాలు చోటు చేసుకోవడం చర్చకు తావిస్తోంది. అన్నీ తానే చేస్తున్నాను అన్నట్లుగా చాటుకోవాలని కేంద్రం చూస్తోంది. కేంద్రాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్ వంటి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో ముడిపడిన అంశాల్లోనూ రాజకీయాలు చోటు చేసుకోవడం దురదృష్టకరం. కొన్ని చోట్ల ప్రాణావసరమైన మందులు బీజేపీ కార్యాలయాల్లో నిల్వ చేస్తున్నారనే వార్తలు వచ్చాయి. వాటిని తమకు నచ్చిన ఆసుపత్రులకు, రోగులకు ఇస్తున్నారనేది ప్రచారం. ఇది బీజేపీకి చెడ్డ పేరు తెచ్చే వ్యవహారమే. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఉండే సున్నితమైన వ్యత్యాసాన్ని (మిగతా 2లో...)

# ప్రతి విద్యార్థి ప్రాణం మాకు ముఖ్యమే: మంత్రి ఆదిమూలపు



విజయవాడ, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: నారా లోకేష్ వాడిన పదజాలం తీవ్ర ఆక్షేపణీయమని ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేష్‌కు చదువు విలువ తెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి విధానాలు తెలుస్తాయని అన్నారు. లోకేష్ ముందుగా నిజా నిజాలు తెలుసుకోవాలని, లేకుంటే అతన్ని ఒక ఎర్రి నాయుడుగా జమకట్టే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. లోకేష్ లాగా ఎవరో ఫీజులు కడితే, ఎవరో పరీక్షలు రాస్తే స్టాన్ఫర్డ్ డిగ్రీ అని చెప్పుకోవట్లేదని, 4.5 లక్షల నూతన అడ్మిషన్లు ప్రభుత్వ పాఠశాలలో జరిగాయని స్పష్టం చేశారు. కోవిడ్ నేపథ్యంలో 1 నుంచి 9 వరకు తరగతులు నిర్వహించడం లేదని మంద్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. వేసవి సెలవులు ఏప్రిల్ 20 నుంచి ఇచ్చామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలన్నింటిలో 9వ తరగతి వరకు విద్యార్థులను హాస్టళ్ల నుంచి పంపించామని పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యపై మరొక సమీక్ష నిర్వహిస్తామని, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత ముఖ్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు.

(మిగతా 2లో...)

# లెనిన్ ప్రపంచ గతిని మార్చిన నాయకుడు: నారాయణ



విజయవాడ, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: విప్లవ నాయకుడు లెనిన్ 151వ జయంతి వేడుకలలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లెనిన్ ప్రపంచ గతిని మార్చిన నాయకుడు అని.. నేడు ప్రజాస్వామ్యాన్ని, సెక్యులరిజాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాజకీయ వ్యవస్థలో పారదర్శకతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రాజ్యాంగ వ్యవస్థను రద్దు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మోదీ పాలన ఉందన్నారు. వామపక్షాలు ఐక్యంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని నారాయణ పేర్కొన్నారు.

# కోవిడ్ వ్యాక్సిన్ కోసం జనం అగచాట్లు




కాకినాడ, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లాలో కోవిడ్ వ్యాక్సిన్ కోసం జనం అగచాట్లు పడుతున్నారు. రెండో డోసు కొరత ఉండడంతో ప్రభుత్వ ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ముఖ్యంగా రెండో డోసు కోసం జనం పోటెత్తారు. జనం ముందు తమకు ఇవ్వాలంటే తమకు ఇవ్వాలని వాదులాటకు దిగారు. ఒక్కసారిగా అంతా ఎగబడటంతో పరిస్థితి అదుపు తప్పింది. వైరస్ భయంతో వృద్ధులు వణికి పోతున్నారు. చేసేది లేక వ్యాక్సిన్ కేంద్రాల నుంచి తిరుగుముఖం పడుతున్నారు.

# మందులు, ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు:ఆళ్ల నాని

**కరోనా కట్టడి చర్యలపై ముగిసిన కేబినెట్ సబ్ కమిటీ భేటీ**

**కరోనా కట్టడి, వ్యాక్సినేషన్, పర్యవేక్షణ అంశాలపై సమీక్ష**



అమరావతి, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా కట్టడి చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీ భేటీ ముగిసింది. మంత్రి ఆళ్ల నాని నేతృత్వంలో ఐదుగురు మంత్రులతో ఏర్పాటైన కమిటీ.. మూడు గంటల పాటు కీలక అంశాలపై చర్చించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులను సూచించారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు సుచరిత, బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్, ఆదిమూలపు సురేష్, కురసాల కన్నబాబు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు, డీజీపీ గౌతమ్ సవాంగ్ పాల్గొన్నారు. కరోనా కట్టడి, వ్యాక్సినేషన్, పర్యవేక్షణ అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మీడియాతో మాట్లాడుతూ, కోవిడ్ నివారణ చర్యలపై పూర్తిస్థాయిలో చర్చించామని పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో మందులు, ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు చేపట్టామని వెల్లడించారు. 104 కాల్ సెంటర్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సీఎం ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారని ఆళ్ల నాని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆళ్ల నాని హెచ్చరించారు.

# దేవినేని ఉమాకు హైకోర్టులో ఎదురుదెబ్బ...!



అమరావతి,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి దేవినేని ఉమాకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 29న సీఐడీ విచారణకు హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే దేవినేని ఉమాకు పలుమార్లు సీఐడీ నోటీసులు పంపించింది. అయితే, దేవినేని ఉమా సీఐడీ విచారణకు హాజరుకాకుండా అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఈనెల 7న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ నకిలీ వీడియోలను ప్రదర్శించిన టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుపై కర్నూలు సీఐడీ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. కాగా నారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు ఈనెల 10న ఉమాపై కేసు నమోదు నమోదు చేశారు. ఈ నెల 7న ప్రెస్ మీట్‌లో సీఎం జగన్ మాట్లాడినట్టు మార్ఫింగ్ వీడియో చూపిన ఉమాపై సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. సీఐడీ నారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు ఈనెల 10న ఉమాపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీఐడీ.. 464, 465, 468, 469, 470, 471, 505, 120 బీ సెక్షన్ల కింద దేవినేని ఉమాపై కేసు నమోదు చేశారు. ఈ నెల 15, 19న విచారణకు రావాలని రెండు సార్లు నోటీసులు జారీ చేశారు.

దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును

| | మీ డిపాజిట్ పై లభించే వడ్డీ |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)

డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మన్

ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134

రండీ...! త్వర పడండీ...!

# అధిక ధరలు, ఇతర ఉల్లంఘనలపై 19 వేల 493 కేసుల నమోదు

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 22: తూనికలు, కొలతల శాఖ ఐజీపీ, కంట్రోలర్ డాక్టర్ కాంతారావు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుపుతున్న తనిఖీలతో రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయగలిగామని, గత ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుండి 2021 మార్చి 31 వ తేదీ వరకు రాష్ట్రంలో రూ.20 కోట్ల 58 లక్షల 48 వేల 256 ల స్టాంపింగ్ ఫీజులను, రూ. 9 కోట్ల 97 లక్షల 59 వేల 200 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు. ఈ మేరకు గురువారం మంత్రి కొడాలి నాని ఆయా వివరాలను మీడియాకు తెలియజేశారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు 2020 మార్చి 22 వ తేదీన లాక్ డౌన్ విధించాయన్నారు. ఈ అత్యవసర పరిస్థితులను వ్యాపారులు ఆసరాగా చేసుకుని నిత్యావసర సరుకులను అధిక ధరలకు విక్రయించకుండా తూనికలు, కొలతల శాఖ అధికారులు రోజువారీ తనిఖీలు జరపాలని ఆదేశాలిచ్చామన్నారు. లాక్డౌన్ విధించిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రతిరోజూ రాష్ట్రవ్యాప్తంగా అధిక ధరలకు వస్తువులను విక్రయించే దుకాణాలను తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. లాభార్జనే ధ్యేయంగా కాకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు, ప్రభుత్వానికి సహకరించాలని వ్యాపారులకు సూచించామన్నారు. దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్ ను పూర్తిస్థాయిలో అరికట్టగలిగామని, నిత్యావసర ధరలు పెరగకుండా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. అలాగే ఎంఆర్పీ ధరలకు మించి ఎక్కువ ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడుతున్న దుకాణాలను తనిఖీ చేసి 19 వేల 493 కేసులు నమోదు చేశామని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో రూ. 79 లక్షల 27 వేల 745 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 50 లక్షల 18 వేల 600 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,652 కేసులు నమోదు చేశామన్నారు. విజయనగరం జిల్లాలో రూ. 73 లక్షల 12 వేల 875 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 36 లక్షల 97 వేల 900 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,421 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం జిల్లాలో రూ.2 కోట్ల 98 లక్షల 49 వేల 172 ల స్టాంపింగ్ ఫీజులు, రూ.ఒక కోటి 23 లక్షల 68 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 2,805 కేసులను నమోదు చేశామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రూ.2 కోట్ల 40 లక్షల 72 వేల 324 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 96 లక్షల 34 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,698 కేసులు పెట్టడం జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో రూ. ఒక కోటి 54 లక్షల 95 వేల 555 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 72 లక్షల 12 వేల 500 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న , ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,240 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. కృష్ణాజిల్లాలో రూ. 2 కోట్ల 56 లక్షల 96 వేల 902 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. ఒక కోటి 29 లక్షల 74 వేల 200 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 2,555 కేసులు పెట్టామన్నారు. గుంటూరు జిల్లాలో రూ. ఒక కోటి 93 లక్షల 18 వేల 158 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. ఒక కోటి 11 లక్షల 29 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 2,060 కేసులు నమోదు చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో రూ. ఒక కోటి 22 లక్షల 59 వేల 055 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 81 లక్షల 73 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,184 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో రూ. ఒక కోటి 11 లక్షల 82 వేల 820 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 63 లక్షల 21 వేల 200 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,035 కేసులను పెట్టామని తెలిపారు. చిత్తూరు జిల్లాలో రూ. ఒక కోటి 79 లక్షల 65 వేల 186 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 57 లక్షల 67 వేల 600 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 937 కేసులను నమోదు చేశామని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లాలో రూ. 99 లక్షల 76 వేల 875 ల స్టాంపింగ్ ఫీజులు, రూ.48 లక్షల 73 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 960 కేసులను నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతపురం జిల్లాలో రూ.ఒక కోటి 22 లక్షల 53 వేల 460 ల స్టాంపింగ్ ఫీజులు, రూ.72 లక్షల 52 వేల 100 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 859 కేసులను నమోదు చేశామన్నారు. కర్నూలు జిల్లాలో రూ. ఒక కోటి 25 లక్షల 38 వేల 129 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 58 లక్షల 38 వేల 100 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,087 కేసులను నమోదు చేశామని మంత్రి నాని తెలిపారు.

## కామన్ మ్యాన్ నుంచి సెలబ్రిటీ వరకు

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించ నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం.కరోనా విషయంలో ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు న్యాయస్థానాలు కృషి చేయాలి. ఉపాధికి భంగం రాకుండా ప్రభుత్వాలకు ఆదేశాలివ్వాలి. అదే సమయంలో ఒకవేళ ప్రభుత్వాల చర్యల ద్వారా ప్రజల ఆహారభద్రతకు, వృత్తికి భంగం వాటిల్లితే పరిహారం చెల్లింపు బాధ్యతను గుర్తు చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయకపోయినా వారికి వేతనాలు చెల్లిస్తున్నారు. అసంఘటిత రంగంలోని కోట్ల మంది పరిస్థితి ఏమిటి? వారికి ఏరకంగా ప్రభుత్వాలు చేయూతనివ్వాలనే అంశంపై న్యాయస్థానాల సూచనలు అవసరం. ముఖ్యంగా ప్రజారోగ్యాన్ని కార్పొరేట్ , ప్రయివేటు ఆసుపత్రులు నగదుగా మార్చుకుంటున్నాయి. చట్టాలు,నియమాలు ఉన్నప్పటికీ ప్రభుత్వంలోని పెద్దలు కార్పొరేట్ ఆసుపత్రుల పట్ల ఉదాసీనంగా ఉంటున్నారు. వీటిపై కొరడా ఝళిపించాల్సిన బాధ్యతను న్యాయస్థానాలే తీసుకోవాలి. సాధారణమైన సమ్మెలు, సినిమా టిక్కెట్ల రేట్ల వంటి విషయాల్లో న్యాయస్థానాలు రోజులతరబడి తమ సమయాన్ని వెచ్చిస్తున్న ఉదంతాలు చూస్తున్నాం. కీలకమైన ప్రజారోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు నిఘా ఉందనే బావనను ఆసుపత్రులకు కల్పించాలి. ప్రయివేటు ఆసుపత్రులు వసూలు చేస్తున్న ఫీజుల విషయమై న్యాయస్థానాలు ప్రభుత్వం నుంచి నివేదికలు తెప్పించుకోవాలి. అవసరమైతే సీనియర్ ఐఎఎస్, ఐపీఎస్ లతో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి ఆసుపత్రుల్లో ఫీజులను నియంత్రించాలి. ఇప్పుడు అంతకుమించిన అత్యవసర బాధ్యతలేమీ ప్రభుత్వానికి లేవు. ఈ దిశలో న్యాయస్థానాలు స్పందించాలి. ప్రాణాలతో పాటు ఆర్థిక దోపిడీ నుంచి పౌరులను కాపాడాలి.

## ప్రతి విద్యార్థి ప్రాణం మాకు ముఖ్యమే: మంత్రి ఆదిమూలపు

(మొదటి పేజీ తరువాయి)

పబ్బం గడుపుకోవాలని లోకేష్ మాట్లాడిన మాటలు విద్యార్థులను, తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థి ప్రాణం తమకు ముఖ్యమేనని స్పష్టం చేశారు. కానీ ప్రతిపక్షాలకు మాత్రం ప్రభుత్వ చర్యలు కనిపించడం లేదని అన్నారు.కోవిడ్ కాలంలో కూడా మాజీ సీఎం చంద్రబాబు వకీల్ సాబ్‌కు వకాల్తా పుచ్చుకున్నారని మండిపడ్డారు. తన తండ్రి వకీల్ సాబ్‌కు కోవిడ్ కాలంలో వకాల్తా పుచ్చుకున్నపుడు లోకేష్‌కు కోవిడ్ కనిపించలేదా అని ప్రశ్నించారు. ఒక జూమ్ కాన్ఫరెన్స్ ద్వారానే విద్యార్థుల ఆరోగ్య బాధ్యత తీసుకుంటున్నారా అని లోకేష్ అనడం సరికాదన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు లోకేష్ ఒకసారి తెలుసుకోవాలన్నారు. లోకేష్ కనుక రాష్ట్రంలో ఉండి ఉంటే ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలిసి ఉండేవని, మంత్రివర్గ ఉపసంఘం సమావేశంపై రేపు సీఎం తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. బాధ్యత రహితంగా, రెచ్చగొట్టే విధంగా నారా లోకేష్ మాటలున్నాయని విమర్శించారు.

## జిల్లాలో 26 ఆసుపత్రుల ఎంపిక:జిల్లా కలెక్టర్ ఏ ఎండి ఇంతియాజ్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : కృష్ణా జిల్లాలో 26 ఆసుపత్రుల ద్వారా కోవిడ్ వైద్య సేవలు అందించేందుకు ఎంపిక చేసాం.ఈ ఆసుపత్రిలో వైద్య సేవలను పర్యవేక్షణ కోసం పర్యవేక్షకులుగా డాక్టర్ లను నియమించాము. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు భాదితుల జాయినింగ్ , అందుతున్న నవైద్య సేవలను నోడల్ అధికారిగా వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేపడతారు.ఇందుకోసం జిల్లా స్థాయి అధికారులను 26 ఆసుపత్రులను నియమించాము.కరోనా కేసుల తీవ్రత దృష్ట్యా ప్రజ లకు నిరంతరం వైద్య సేవలు, సూచనలు , సలహాలు ఇచ్చేందుకు 104 కాల్ సెంటర్..డాక్టర్ల, నోడల్ అధికారుల ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచుతున్నాము.

## కరోనా భారాన్ని కేంద్రం భరించాలి:గెరా.



పొన్నూరు ప్రజా పాలన ప్రతినిధి :విభజన అనంతరం లోటు బడ్జెట్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కరోనా వ్యాక్సిన్ ను కేంద్రమే భరించి ఉచితంగా అందించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గే రా సుబ్బయ్య పేర్కొన్నారు .ఆయన పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొవిడ్-19 నివారణ విషయంలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్ర రాష్ట్రం ముందుండే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు .కేంద్ర ప్రభుత్వం కరోనా నివారణ కొరకు బడ్జెట్లో 35 వేల కోట్లు మంజూరు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నా ఆచరణలో మాత్రం అది శూన్యంగా ఉన్నదని ఆయన విమర్శించారు .రాష్ట్ర విభజన అనంతరంలోటు బడ్జెట్ లో ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి విభజన హామీలు తీర్చక పోగా కేంద్రం కరోనా వ్యాక్సిన్ ను కేంద్రానికి రూ .150 గానూ ,రాష్ట్రానికి రూ .400 గానూ ప్రైవేట్ ఆస్పత్రులకు రూ .600 చొప్పున రేట్లను ఫిక్స్ చేసి విక్రయించడం ఎంతవరకు సబబు అని ఆయన నిలదీశారు. .ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి సహకరించి కరోనా వ్యాక్సిన్ ను ఉచితంగా పంపిణీ చేయాలని లేదా కేంద్రానికి అందించే రూ 150 లకు అందించాలని ఆయన కోరారు .రాష్ట్ర ప్రజలంతా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను పాటించి కరోనా నివారణ లో తమవంతు సహకరించాలని ఆయన కోరారు.




## టిటికె ప్రెస్టీజ్ నుండి మిస్టిక్ హాబ్ టాప్

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి త్వరగా : కిచెన్ ను మరింత ఆధునికంగా, నాజూకుగా తీర్చిదిద్దడానికి టిటికె ప్రెస్టీజ్ సరికొత్త మిస్టిక్ హాబ్ టాప్ గ్యాస్ స్టవ్ లను ఆవిష్కరించింది. అల్ట్రా స్లిమ్ బాడీతో రూపొందిన ఈ హాబ్ టాప్ లతో కిచెన్ అత్యంత ఆకర్షణీయంగా మారిపోతుంది. అద్భుతమైన ఈ హాబ్ టాప్ లు 2, 3, 4 బర్నర్లతో లభిస్తాయని ప్రెస్టీజ్ ప్రతినిధులు ప్రకటించారు. ఈ హాబ్ టాప్ ల యొక్క గ్లాస్ వేడిని తట్టుకోగలిగేలా రూపొందించబడటమే కాకుండా, ఐదేళ్ల వారంటీ వర్తిస్తుంది. రెండేళ్ల వారంటీతో లభించే మిస్టిక్ హాబ్ టాప్ రెండు బర్నర్ల గ్యాస్ స్టవ్ లు రూ.15,995లకు, మూడు బర్నర్లు రూ.18,495లకు, నాలుగు బర్నర్ల హాబ్ టాప్ రూ.20,995లకు ప్రెస్టీజ్ ఎక్స్క్లూజివ్ స్టోర్లతో పాటు ప్రముఖ రిటైల్ ఔట్లెట్లలో లభిస్తాయని టిటికె ప్రెస్టీజ్ ప్రతినిధులు తెలిపారు.


## కాకానిలో కిలారి ప్రత్యేక పూజలు

### కరోన కష్టాలు తొలగిపోవాలంటూ హోమాలు

పొన్నూరు ప్రజాపాలన ప్రతినిధి: కోరలు చాస్తున్న కరోన మహమ్మారి బారినుంచి ప్రజానీకాన్నీ కాపాడాలని, కరోన కష్టాలు తొలిగిపోయి అందరి జీవితాల్లో ఆనందాల వెలుగులు విరాజిల్లాలని లివైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పొన్నూరు నియోజకవర్గ సార్వభౌముడు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలి ఆకాంక్షించారు. లోకకళ్యాణార్థం ప్రత్యేక పూజా కార్యక్రమాలను, హోమాలను తన సొంత ఖర్చుతో నిర్వహింపజేశారు. విస్తృతంగా వ్యాపిస్తున్న కరోన సెకండ్ వేవ్ నుంచి సమస్త మానవాళిని కాపాడాలని భగవంతుడిని వేడుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని పెదకాకానిలో వేంచేసియున్న శ్రీ బ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం నందు గురువారం లిరాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలి ప్రత్యేక పూజాకార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రజాక్షేమాన్ని కాంక్షిస్తూ మృత్యుంజయ హోమము, లక్ష్మీగణపతి హోమము, ధన్వంతరి హోమములను నిర్వహించారు. వేదపండితుల సమక్షంలో ఐదు రోజులపాటు ఈ ప్రత్యేక హోమములు జరుగునున్నాయి.



## అంబేడ్కర్ జయంతి రోజున మాల యువకుడిపై పమిడిముక్కల పోలీస్ సిబ్బంది పైచాచికత్వం

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



కృష్ణా జిల్లా, పమిడిముక్కల ప్రజాపాలన ప్రతినిధి : మండలం లోని పైడికొండలపాలేం కు చెందిన మాల యువకుడు గుమ్మడి ఆనందరాజు లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ ఏప్రిల్ 14 న వీరంకి లాకు దగ్గర తన స్నేహితుడితో కలసి ఇద్దరు కలసి మద్యం సేవించారు, ఐతే మాటా మాటా పెరిగి ఇద్దరు ఒకరి పై ఒకరు చేయి చేసుకున్నారు అంతటితో ఆగక ఆనంద రాజు పై బి సి కులం నకు చెందిన తన స్నేహితుడు ,తన ను భూతులతో అనబ్యంగా తిట్టి, ఉక్రోషం ఆపుకోలేక , మాలకులం పేరుతో కూడా దూషించాడు ,కులం పేరు ఎత్తగానే ఆనందరాజు కోపంగా అతని పై తిరగబడగా ,అతను క్రిందపడి,తలకు గాయమయ్యింది, ఇద్దరు ఒకరినొకరు దూషించుకుంటు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇద్దరు పిర్యాదు చేయగా అక్కడే ఉన్న ఎస్ ఐ తను కూడా బి సి కులం,అదీ తన కులమే అవ్వడం వల్ల వెంటనే ,మాల కులానికి చెందిన ఆనందరాజు ని లోన పదేయండిరా వీడ్ని అంటూ హుకుం జారీ చేయగా, అనంతరం అతని తరపున కొంతమంది నాయకులు వచ్చి ఎస్ ఐ తో మాట్లాడగానే , వారు వెళ్లిన తరువాత ఇతన్ని 4 గురు కానిస్టేబుళ్లు తో చేతులు,కాళ్ళు వెనక్కి విరచి ,4 గురిని అతని పై తొక్కి పట్టి, ఎస్ ఐ లాఠితో కుళ్లబొడిచారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నా కొడుక్కి దిక్కు ఎవరు లేరు మరో కోటింగ్ వేయండిరా అంటూ ఎస్ ఐ అనబ్యంగా తిట్టి వెళ్ళారని, అనంతరం అతనికి ఒళ్ళంతా రక్తస్రావం , ఉబ్బిపోవడం, కనితలు, వాతలు తేలడంతో కామ్ గా వెళ్లి పొమ్మని పంపించారు అని స్టేషన్ లో దెబ్బలు తిన్న భాదితుని ఆవేదన.గ్రామానికి చెందిన వారు రెండో రోజు స్టేషన్ లో ఎస్ ఐ ని అడుగగా దబాయించారు, దెబ్బలు చూయించగా మాట మార్చి బుకాయించి సర్దిచెప్పే ప్రయత్నం చేసాడు, ఆ తరువాత స్థానిక ఎమ్మెల్యే పామర్రు కైలే అనిల్ ను బాధితులు కలువగా , పోలీస్ వారు తప్పుకునే ప్రయత్నం చేశారు .తీరా ఎక్సరే తీయించగా చేయి విరిగినట్లు ఎక్స్ రే లో తేలింది , బాడీ అంత విపరీతంగ కంది,కమిలి నట్లు వచ్చింది.ఈ విషయమై భాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని, నమాజం లో ఇతరులకు జరగకుండా ఉండేలా ప్రభుత్వం విచారణ చేసి న్యాయం చేయాలన్నారు.

సంబంధిత అధికారిని చలామణిలో సంప్రదించగా గుమ్మడి ఆనందరాజు లారీ డ్రైవర్ చెబుతున్నవి అన్నీ అవస్తవాలని చెబుతున్నారు.ఏది ఏమైనా వాస్తవం నిగ్గుతేల్చాల్సిన బాధ్యత ఉన్నత అధికారులదే .

## కోవిడ్‌తో మార్కెట్ యార్డు కార్యదర్శి మృతి

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి భవాని ప్రసాద్(42)బుధవారం మృతి చెందారు. గత కొన్నిరోజులుగా ఆయన కరోనా తో బాధపడుతున్నారని చికిత్స పొందుతూ మృతి చెందారని యార్డు ఉద్యోగులు తెలిపారు. ఆయన మృతి పట్ల మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణుప్రసాద్, ఇతర పాలక మండలి సభ్యులు, కార్యాలయ ఉద్యోగులు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు.



# ప్రభుత్వం తక్షణమే ప్రవేటు వైద్యశాలల దోపిడీనీ అరికట్టాలి..

సత్తెనపల్లి,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:బీజేపీ నాయకుల ఆరోపణలు,,,,, ఈ రోజు సత్తెనపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయం అయిన తాడువాయి రాములు భవన్ లో పట్టణ పార్టీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రస్తుతం కోవిడ్ పాజిటివ్ చికిత్స పేరుతో గుంటూరు జిల్లాలో దోపిడీ జరుగుతుంది అని ,కోవిడ్ చికిత్సకు ఒకొక్కరి నుంచి 1,50,000 రూపాయలు నుంచి ఇంక ఇంత అని లిమిట్ లేకుండా వసూలు చేస్తున్నారు అని,ఈ సమయంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఒకోక్కరికి పి.పి.కిట్లు క్రింద 10,000 రూపాయలు,5 రోజుల చికిత్స అని రోజుకు 15,000 రూపాయలు చొప్పున 75,000 రూపాయలు అని,లాబ్ బిల్లులు అని 30,000 రూపాయలు,మెడికల్ బిల్లులు అని 25,000 రూపాయలు ఇలా వాళ్ళ ఇష్టానుసారంగా బిల్లులు వేస్తున్నారు అని,జిల్లా ప్రభుత్వ వైద్య అధికారులకు తెలిసికూడా ఏలాంటి చర్యలు తీసుకోపోవటంతో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.మీరు నిజాయితీగా వైద్యం చేస్తుంటే బిల్లులు మరియు తగిన రసీదులు ఇవ్వటానికి ఎందుకు భయపడుతున్నారు అని దివ్వెల ప్రశ్నించారు. మానవత్వం చూపాల్సిన ప్రస్తుతం తరుణంలో వ్యాపార ధోరణి ప్రదర్శిస్తున్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చికిత్స అందిస్తున్న ప్రవేటు వైద్య శాలలపై వేటు వెయ్యాలి అని అన్నారు.ఇంత అసమర్థ ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు అని అన్నారు. బిల్లులు అడిగితే అంత పెద్దమొత్తంలో వసూలు చేస్తు రోజుకు 3,500 ల చొప్పున ఇస్తాం అని అంటున్నారు అంటే మిగిలింది దోపిడీ కాదా అని ప్రశ్నించారు.



లాబ్ లపై కూడా నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దివ్వెల శ్రీనివాసరావు, బీజేపీ నరసరావుపేట పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొడాల సీతాదేవి,బీజేపీ నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు శ్రీ నలబోతు వెంకటేశ్వర్లు, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ ఛందోలు వెంకట మల్లికార్జునరావు, శ్రీ సిరివేలి నాగరాజు మరియు శ్రీ అప్పాపురపు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మా గురువుగారు మంచి మనిషి.. నిగర్వి..

సత్తనపల్లి, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:అన్న మాట కోసం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉండే వ్యక్తి. సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్) నిర్మాణ సారథి. తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉండే వ్యక్తి. మీరు మా మధ్య లేకపోయినా మీ జ్ఞాపకాలు మరువలేనివి. సదా మీ ఆశయ సాధన కోసం పాటుపడతానని తెలియజేస్తూ సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి. ప్రముఖ న్యాయవాది శ్రీ పొట్ల సుబ్బారావు గారి 2 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్న నాను... జోహార్ పొట్ల సుబ్బారావు గారు.. మీ ప్రియ శిష్యుడు సయ్యద్ పెద కరిముల్లా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సత్తెనపల్లి

# స్టీల్ ప్లాంట్ నుంచి ఆక్సిజన్‌తో బయల్దేరిన మొట్టమొదటి ట్రైన్..

విశాఖపట్టణం , ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో కరోనా విజృంభిస్తుంది. రోజు రోజుకీ కోవిడ్ పాజిటివ్ కేసులు, మరణాల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఈ తరుణంలో దేశ వ్యాప్తంగా పలు ఆసుపత్రులలో ఔషధాలు, బెడ్స్ కొరతనే కాకుండా.. ఆక్సిజన్ కోరత ఏర్పడుతోంది. ఆక్సిజన్ లేకపోవడంతో చాలాచోట్ల కరోనా రోగులు మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత రైల్వే ద్వారా ఆక్సిజన్ ట్యాంకర్లను రాష్ట్రాలకు సరఫరా చేయాని కేంద్రం నిర్ణయించిన సంగతి తెలిసిందే.దీనిలో భాగంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఆక్సిజన్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి మహారాష్ట్రకు ఆక్సిజన్‌ను సరఫరా చేయనున్నారు. దీంతో ద్రవ ఆక్సిజన్‌ను తీసుకెళ్లేందుకు మొదటి 'ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్' రైలు విశాఖపట్టణానికి చేరుకుంది. ఇక్కడ ద్రవ ఆక్సిజన్‌ను నింపిన వెంటనే మరలా మహారాష్ట్రకు బయలుదేరనుంది.అయితే ఈ గూడ్స్ రైలు మార్గమధ్యంలో ఆగకుండా రైల్వే శాఖ ప్రత్యేక ప్రణాళికలు చేసింది. దీంతోపాటు ఈ ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌కి సాయుధ దళాలు పహారా కాస్తున్నాయి.మహారాష్ట్ర నుంచి మొదటి 'ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్' సోమవారం సాయంత్రం కలంబోలి యార్డ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు బయలుదేరింది.ఈ మేరకు ట్యాంకర్లను వ్యాగన్లల్లో ఎక్కించడానికి, దింపడానికి వీలుగా ముంబై డివిజన్ కలంబోలి గూడ్స్ యార్డ్ వద్ద ర్యాంప్ కూడా నిర్మించారు.

ఈ రైలు వాసై రోడ్, జల్గావ్, నాగ్‌పూర్, రాయ్ పూర్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వరకు చేరుకుంది. ఈ రోజు లిక్విడ్ ఆక్సిజన్‌ను నింపిన వెంటనే మరలా మహారాష్ట్రకు బయలుదేరనుంది.ఇదిలాఉంటే.. కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటు పరం చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఉద్యోగులు, ఏపీ వాసులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్నారు..ప్రస్తుత కరోనా విపత్కర పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ అత్యధికంగా సహజ వాయువును ఉత్పత్తి చేస్తూ మన్ననలు పొందుతోంది. కేంద్రం వదిలించుకోవాలని చూసిన ప్లాంటే ఇప్పుడు ఊపిరిపోస్తుందంటూ ఏపీ వాసులు పేర్కొంటున్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం



సత్తెనపల్లి,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో నూతన సర్పంచ్ ఉపాధి హామీ పనులు ప్రారంభించినారు.. గ్రామ సర్పంచి సాని కొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి అలాగే బండి కోటి నాగిరెడ్డి గారు మాజీ సర్పంచ్ మరియు తోట ఉదయ్ శంకర్ ఎంపీటీసీ ఫీల్డ్ అసిస్టెంట్ కె రాజారావు కూలీలు లతో కలిసి ఇ పనులు చేపట్టారు.

## 200 మందికి రెండవ డోస్ వ్యాక్సిన్



బెల్లంకొండ,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం నాడు 200 మందికి రెండోవ డోస్ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని చంద్రాజుపాలెం పి హెచ్ సి ఇంచార్జ్ వైద్యాధికారిణి బాల అంకమ్మ తెలిపారు మండలం లో కరోనా కేసులు ఉధృతంగా ఉండటంతో ప్రతి ఒక్కరూ ముఖానికి మార్క్స్ సమదూరం పాటించాలని శానిటైజర్ తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి ఆమె తెలిపారు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖ శాంసన్ మాట్లాడుతూ వ్యాక్సిన్ పై అపోహలు విడాలని కోవిడ్ వ్యాక్సిన్ సురక్షితమైన దని వ్యాక్సిన్ పట్ల ప్రజలు అపోహలు పడవద్దని ఆయన సూచించారు 45 సంవత్సరాలు పైబడిన వారికి రెండవ డోస్ కోవిడ్ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు వ్యాక్సిన్ వేయించుకున్న మాక్స్ ధరించడం చేతులు శుభ్రపరుచుకోవడం భౌతిక దూరం పాటించడం అన్ని సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని కరోనా ని జయించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాషా శ్రీనివాసరావు వైద్య శాఖ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాక్సినేషన్ పట్ల అపోహలు నమ్మవద్దు

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:కోవిషిల్డ్–కొవ్యాక్సిన్ మందుల పట్ల కొంతమంది ప్రజలలో అపోహలు ఉన్నాయని వాటిపై వదంతులు నమ్మవద్దని వ్యాక్సినేషన్ ఏదయినా ఒకటేనని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పెరికల రత్నబాబు తెలిపారు.గురువారం స్థానిక ముస్లిం షాదీఖాన్ వద్ద ఏర్పాటు చేసిన కోవిడ్ వ్యాక్సినేషన్ రెండవ డోస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నబాబు మాట్లాడుతూ కోవి షీల్డ్ వ్యాక్సినేషన్ వేయించుకున్నవారు తమ రెండోడోస్ ను ఆరు వారాలు తర్వాత కో వ్యాక్సిన్ వేయించుకున్నవారు నాలుగు వారాలు తర్వాత తప్పనిసరిగా రెండోసారి డోస్ ను వేయించుకోవాలి అని చెప్పారు. మే నెల 1 వ తేదీ నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాల్సి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పి.సుబ్బారావు, ఏ.ఎస్.ఓ కామేశ్వరరావు,హెచ్.ఇ. ఓ లు వి.నాగేశ్వరరావు, సత్యనారాయణ, సి.ఓ వినుదార్థ కుమారి,ఏ.ఎన్. ఎం లు మీరాబి, హసీనా,సునీత, కొటేశ్వరమ్మ, సచివాలయ సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆశా వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



# లాలూకు బెయిల్ మంజూరు పట్ల వేడుకలు

బాపట్ల,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:బీహార్ మాజీ ముఖ్యమంత్రి . కేంద్ర రైల్వే మాజీ మంత్రి . ఆర్జేడీ పార్టీ అధినేత భారత దేశ బీసీ వర్గాల ఆశాజ్యోతి లల్లూ ప్రసాద్ యాదవ్ బెయిల్ పై విడుదల సందర్భముగా వేడుకలు బీసీ జాయంట్ యాక్షన్ కమిటీ బాపట్ల వారి ఆధ్వర్యములో ఏప్రియల్ ఇరవై రెండో తారీకు గురువారంనాడు పట్టణ జీబీసీ రోడ్ లోని వారి కార్యాలయం లో ఘనముగా జరిగినవి. ఈ సందర్భముగా అన్నార్తులకు పులిహోర పొట్లాలు మజ్జిగ పంపిణీ చేయుట జరిగినది ఈ వేడుకలలో గవిని కృష్ణమూర్తి మార్కెటింగ్ యార్డ్ అధ్యక్షుడు పులివర్తి నాంచారయ్య ప్రభుత్టీచర్ మరియు ప్రముఖ బీసీ నాయకులు కన్నా మామిడయ్య , మారం నాగరాజ కుమారి రామకోటి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు రెడ్డి సుబ్బారావు సగర సంక్షేమ సంఘ నియోజకవర్గ



అధ్యక్షుడు జివిఎల్ మోహన్ గౌడ్ బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తదితరులను పుష్ప గుచ్చములు దుశ్శాలువాలతో మొమెంటో లతో సత్కరించారు.తదుపరి బీసీ జాయంట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు గొర్ల శ్రీనివాస రావు మాట్లాడుతూ లల్లూ యాదవ్ చేపట్టిన సంస్కరణలు రైల్వేల అభివృద్ధికి తోడ్పడినివి అని చెబుతూ ప్రతిష్టాత్మక ఐఐఎం లలో ఆయన చెప్పినమానేజ్మెంట్ టెక్నిక్స నిపుణులను సైతం అచ్చర్య పరిచాయి సామాన్యుని సయితం గరీబ్ రథ్ రైలు ద్వార ఏసీ ప్రయాణము చేయిస్తున్నా ఘనత లల్లుదే ఇటీవల బీసీ వర్గాల వారిపై జరుగు తున్న దాడుల గురించి హెచ్చరిస్తూ బీసీ వర్గాల వారు తిరగబడితే పరిస్థితులు దారుణముగ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమములో భావపురి సంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు బీసీ నాయకులు మోర్ల చిన వెంకటేశ్వర రావు కన్నెటి ప్రసాద్ బోయిన శ్రీనివాస రావు అడ్వకేట్ లంబు సాంబయ్య శ్రీరాములు తోట సతీష్ తదితరులు పాల్గొనినారు

## ఏపీలో పెన్షన్ కోసం కొత్త రూల్స్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: : ఏపీలో పెన్షన్ లబ్ధిదారుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.అసలైన లబ్దిదారులను గుర్తించే పనిలో భాగంగా కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. బోగస్ లబ్దిదారులు ఎక్కువ ఉన్నారన్న ఆరోపణలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. వైఎస్ఆర్ పింఛను కానుకలో భాగంగా కులవృత్తులు, మెడికల్ విభాగాల అర్హుల్ని గుర్తించేందుకు కొత్త నిబంధనలు పొందుపర్చింది. పెన్షన్ పొందాలి అంటే తప్పనిసరి దరఖాస్తుదారులు వారి కులవృత్తినే జీవనాధారం అయి ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మెడికల్, ఒంటరి పెన్షన్ల విషయంలోనూ కఠినమైన రూల్స్ పాటించబోతోంది. అవసరమైన పత్రాలను ఎక్సైజ్, సాంఘిక సంక్షేమ శాఖ, చేనేత, జౌళిశాఖ, మత్స్యశాఖ, వైద్యశాఖలు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.దరఖాస్తు ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో వాలంటీర్లు, సచివాలయ సంక్షేమ కార్యదర్శులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారులకు అందజేస్తారు.లబ్ధిదారుల వృత్తికి జియోట్యాగింగ్ చేసి వారి లాగిన్ల ద్వారా తిరిగి శాఖాధికారుల పరిశీలనకు పంపించాలి.అక్కడ అనుమతి లభించిన దరఖాస్తులకే ఎంపీడీవో, పురపాలిక అధికారులు మంజూరుకు సిఫార్సు చేస్తారు. దీన్ని 21 రోజుల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు.ప్రస్తుతం ఏపీలో 61.28 లక్షల మంది లబ్ధిదారుల ఉన్నారు.

## జీవ వైవిధ్యత కు ప్రాధాన్యమివ్వండి - వన్య ప్రాణులను కాపాడండి

**– డా. యం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక, యం. విరూపాక్ష రెడ్డి, అధ్యక్షులు, గుత్తి కోట పరిరక్షణ సమితి**




అనంతపురం,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:గుత్తి మండలం లో అబ్బేదొడ్డి, అణగనదొడ్డి, మాముడూరు, న్యమతాబాదు, రామరాజుపల్లి, కాసేపల్లి, తురకపల్లి , పెద్దొడ్డి గ్రామాలలో దాదాపు రెండు వేల జింకలు ఉన్నవి. గత సంవత్సరము నుండి వీటి సంఖ్య ఎక్కువైనది. ప్రతి సంవత్సరం వీటికి గ్రాసము ఎక్కువగా పంట పొలాల్లో వేరుశెనగ, కంది, శెనగ, ప్రత్తి పొలాల్లో ఎక్కువగా ఉండేవి. వేసవి కాలం దగ్గరలోని పండ్ల తోటల దగ్గర తిష్ట వేసేవి. ఈ సంవత్సరం గ్రాసములేక ఊరకుక్కల కంటే బలహీనంగా బక్కచిక్కి ఉన్నాయి. ఆకతాయిలు కొండకు నిప్పు పెట్టడం, రహదారులకు నిప్పు పెట్టడం వలన ఇవి భయబ్రాంతులకు గురై జనావాసాలలోకి వస్తున్నాయి. అటవీశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో వేటగాళ్ల చేతికి చిక్కి బలైపోతున్నాయి. నీటి కుంటల ద్వారా నీటి సౌకర్యం ఏర్పాటు చేసి గస్తీ ముమ్మరం చేస్తే పచ్చదనాన్ని, జీవ వైవిధ్యతను కాపాడిన వారవుతారు. అలాగే వన్య ప్రాణుల సంరక్షణకు పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టి పంట నష్ట నివారణ చర్యలు చేపడితే రైతులు రైతు కూలీలకు ఎంతో మేలు చేసిన వారవుతారు. కొండకు నిప్పు మానవాళికి ముప్పుగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సంవత్సరం మూడు నుండి ఐదు డిగ్రీలు ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంది దీనికి తోడు విపరీతమైన వేడి, కొండలకు గుట్టలకు మంటలు చెలరేగి ఉష్ణోగ్రతలు నిలుపుదల చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.



ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 23, ఏప్రిల్ 2021

# భారతదేశంలో ప్రమాదపు అంచున పత్రికా స్వేచ్ఛ..!

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పత్రికా స్వేచ్ఛ, పాత్రికేయుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి తదితర అంశాలను అధ్యయనం చేసి ఏటా ఓ నివేదికను పారిస్ వేదికగా పనిచేసే 'రిపోర్టర్స్ విఙౌట్ బోర్డర్స్' అనే సంస్థ రూపొందిస్తుంది. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ గత ఏడాదితో పోలిస్తే మరింత దిగజారింది. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే 'రిపోర్టర్స్ విఙౌట్ బోర్డర్స్' నివేదికలో భారత్ గతేడాది కంటే రెండు స్థానాలు దిగువకు పడిపోయింది. 'వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ 2020' పేరుతో ఈ సంస్థ ఇటీవల ఓ నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో ప్రపంచంలో మొత్తం 180 దేశాల్లో ప్రతికా స్వేచ్ఛ స్థితిగతులపై అధ్యయనం నిర్వహించి ర్యాంకులు కేటాయించారు. ఈ సూచిలో భారత్ 142వ స్థానంలో నిలిచింది. ఈ నివేదిక తయారీ కోసం మొత్తం 180 దేశాలను ప్రాతిపదికగా తీసుకుంటే భారతదేశం 142 స్థానంలో ఉందంటే పత్రికా స్వేచ్ఛపరంగా అధ్వాన్న స్థితిలో ఉన్నట్లు అర్థమవుతోంది. ఫ్రెంచ్ కు చెందిన హద్దులు లేని పాత్రికేయులు (రిపోర్టర్స్ విఙౌట్ బోర్డర్ ఆర్ఎస్ఎఫ్) సంస్థ వెలువరించిన ఈ ర్యాకుల్లో భారత్ స్థానం 142 లో నిలబడటం ఆందోళనకరమయిన అంశంగా చెప్పవచ్చు. 2016 లో భారత్ ర్యాంకు 133గా ఉంటే ఆ తర్వాత 2020 నాటికి 142వ స్థానానికి దిగజారింది. పాత్రికేయులకు ప్రపంచంలోనే భారత్ అత్యంత ప్రమాదకర దేశంగా ఉందని ఈ నివేదిక ప్రస్తావించింది. పాత్రికేయులను స్వేచ్ఛగా ఉద్యోగాలు చేయనీయటంలేదని తేల్చి చెప్పింది. వారిపై దాడులు జరుగుతున్నాయని, మీడియా పై పోలీసుల హింస పెరిగిందని, రాజకీయ కార్యకర్తల దాడులు వేధింపులు అనేక నిత్యకృత్యం అయినట్లు తేల్చిచెప్పింది. అవినీతి అధికారులు, కొన్ని క్రిమినల్ గ్రూపులు కూడా పాత్రికేయులపై దాడులు చేస్తున్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. బహిరంగంగా ప్రభుత్వాన్ని విమర్శించడం, ఆర్థిక మరియు అంతర్జాతీయ వ్యవహారాలు, రక్షణ రంగ డీల్స్ రాఫెల్ వంటి వాటిని పత్రికలు స్వేచ్ఛగా చెప్పలేని స్థితి భారతదేశంలో ఉందని దీని ద్వారా వెల్లడించారు. గత ఏడాది భారత్ 140 స్థానంలో నిలవగా, ఈ ఏడాది రెండు ర్యాంకులు కోల్పోయింది. ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో స్వేచ్ఛ అనేది రోజురోజుకూ కుంచించుకుపోతోందనే సూచనలు దీనితో కనిపిస్తున్నాయి.

పత్రికా స్వేచ్ఛలో ప్రస్తుతం భారత్ ర్యాంక్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అయితే, 2019లో మాత్రం ఒక్క జర్నలిస్ట్ కూడా దేశంలో హత్యకు గురికాకపోవడం సానుకూలాంశం. 2018లో ఆరుగురు పాత్రికేయులు హత్యకు గురయ్యాయరు. పాత్రికేయలపై పోలీసుల దౌర్జన్యం, హింస, రాజకీయ కార్యకర్తల ఆకస్మిక దాడు, క్రిమినల్ గ్యాంగ్, అవినీతి అధికారుల ప్రతీకార దాడుల వంటి పత్రికా స్వేచ్ఛ ఉల్లంఘనలు నిరంతరం జరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. భారత్ ర్యాంకుల్లో క్షీణతకు హిందూ జాతీయవాద ప్రభుత్వం మీడియాపై ఒత్తిడి కారణమని పేర్కొంది. హిందుత్వ విషయాల గురించి మాట్లాడటానికి, వ్రాయడానికి ఎవరైనా జర్నలిస్ట్ ధైర్యం చేస్తే వారికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విద్వేషపూరిత ప్రచారం భయంకరంగా సాగుతోందని తెలిపింది. ముఖ్యంగా ఇలాంటి ప్రచారం మహిళా పాత్రికేయులపై జరుగుతోందని స్పష్టం చేసింది. రిపోర్ట్స్ విఙౌట్ బోర్డర్స్ రూపొందించిన 2020 సూచీలో నార్వే వరుసగా నాలుగో ఏడాది కూడా మొదటిస్థానంలో నిలిచింది. తర్వాతి ఫిన్‌లాండ్, డెన్మార్క్, స్వీడన్, నెదర్లాండ్, జమైకా, కోస్టారికా, స్విట్జర్లాండ్, న్యూజిలాండ్, పోర్చుగల్ టాప్ 10లో ఉన్నాయి. దక్షిణాసియాలో పత్రికా స్వేచ్ఛ ఏటా అధ్వాన్నంగా తయారవుతోంది. అయితే, భారత్ కంటే నేపాల్, భూటాన్, శ్రీలంక, మయన్మార్‌లు ముందు వరుసలో ఉన్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే పాకిస్థాన్ మూడు స్థానాలు దిగజారి 145వ స్థానం దక్కించుకుంది. బంగ్లాదేశ్ ఒక్క స్థానం దిగజారి 151, చైనా గతేడాది మాదిరిగానే 177వ స్థానంలో నిలిచాయి. చిట్ట చివరన ఉత్తర కొరియా 180వ ర్యాంకులో నిలిచింది.

# వాక్సిన్లు మనలను రక్షిస్తాయా?

ఇహలోక ప్రేమ అయినా, పరలోక ప్రేమ అయినా సమస్త సృష్టికి కర్త అయిన పరాత్పరుడిని చేరడానికి మనకు దారి చూపుతుంది. వ్యాక్సినేషన్ ప్రక్రియతో, భయానక కొవిడ్ మహమ్మారిని సమర్థంగా ప్రతిఘటించగలమనే ఆశ అంకురించీ అంకురించగానే, కరోనా విషక్రిమి మనపై మళ్ళీ మరింత తీవ్రస్థాయిలో విరుచుకుపడసాగింది. భయం, వ్యాకులత, అర్థరాహిత్య భావనను మన మనస్సులో నింపివేస్తోంది. మన మనోజగత్తు అల్లకల్లోలమైపోతోంది. ప్రతి ఉదయమూ ('దుఃఖ ఉపశమనం అయిన') నిద్ర నుంచి లేచీ లేవగానే కొత్త మృత్యు గణాంకాలను చూస్తూ భయం భయంగా దైనందిన జీవితంలోకి మనం వెళుతున్నాం. అవ్యవస్థిత, కిక్కిరిసిన శ్మశానాల గురించి, ఆసుపత్రులలో ఐసియు పడకలు, వెంటిలేటర్ల కొరత గురించి పత్రికలు, టీవీలు, ఇంకా అధునాతన సమాచార మాధ్యమాలు మనకు పదేపదే గుర్తు చేస్తున్నాయిబీ లేదు లేదు హెచ్చరిస్తున్నాయి. మన శరీరం క్షతగాత్ర అయినట్టు, మన మనస్సు గాయపడినట్టు, మన జీవన గమనం దుర్బలమవుతున్నట్టు మనకు స్వయంగా తెలిసివస్తోంది. అవునా? ఈ దుస్సహ పరిస్థితి మనకు ఇంకెంత మాత్రం ఉషస్సులు లేవని, పువ్వుల పలకరింపులు, పక్షుల ఆలాపనలు ముగిసాయనే నిరుత్సాహం కలిగిస్తోంది. ప్రార్థనలు, కృతజ్ఞతలు, జీవనోల్లాసాన్ని మరింత ఝరీభరితం చేసే స్పందనలు అంతమవనున్నాయా? లేదూ, సర్వవ్యాప్తమవుతున్న అంధకారం మనలను తన గాఢపరిష్వంగంలోకి తీసుకొంటున్నట్టు అనిపిస్తోందా? ఏమైనా, ఇప్పుడు మన మనస్సులను ఒకే ఒక ప్రశ్న ప్రగాఢంగా ఆవహించి ఉంది: వాక్సిన్లు మనలను రక్షిస్తాయా? కరోనా వైరస్ ప్రభావాన్ని కనీస స్థాయికి తగ్గించే అత్యంత సమర్థ, ప్రభావశీల సంజీవనిని ఆధునిక వైద్యం, బహుశా, మనకు ఇవ్వవచ్చు. కనుకనే వ్యాక్సినేషన్ ప్రక్రియ ఒక విశేష ప్రాముఖ్యతను కలిగి ఉంది. అయినప్పటికీ వాక్సిన్లు మనం కోల్పోయిన దానిని మళ్ళీ మనకు తిరిగి ఇవ్వలేవనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. మనం కోల్పోయినదేమిటి? అంతరంగంలో అల్లకల్లోలం, అస్తిత్వ అనిశ్చితి నడుమ అర్థవంతమైన జీవనం కోసం అన్వేషణ. వాక్సిన్ల కంటే ప్రేమ –మన అంతిమ తపన లేదా వెతుకులాట– ఏమాత్రం తక్కువ ప్రాధాన్యం కలది కాదనే సత్యాన్ని మనం గుర్తించాల్సిన సందర్భమిది. జీవనశక్తిని ఉద్భూతం చేసే జీవితచెలమ అయిన ఈ ప్రేమ ఏమిటి? నికత ఒక మనస్థితి. నవీన నాగరకత దాని భౌతిక స్వరూపం. ఈ ఆధునికత మృత్యువు అనే ఒక అస్తిత్వ వాస్తవంతో హాయిగా ఉండలేకపోతోంది. భౌతిక ప్రపంచాన్ని సంపూర్ణంగా జయించాలని, ధరిత్రిపై మానవుని సార్వభౌమత్వాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా నెలకొల్పాలని ఆ మనస్థితి నిరంతరమూ మానవులను పురిగొల్పుతోంది. అందుకు అది అపరిమిత సాంకేతికతను, –ఆర్థిక అభివృద్ధిని, దానితో పాటు వినియోగదారీ మనస్తత్వాన్ని సమాజాలు, వ్యక్తులలో జనింప చేస్తోంది. అయితే మృత్యువు అనేది పుట్టుకలోనే అంతర్‌గర్భితమయి ఉంది. ఈ సత్యాన్ని సదా ఎరుకలో ఉంచుకుంటే మనం హుందాగా మరణించగలుగుతాము. లేదూ అర్థవంతంగా చనిపోవడమంటే జీవితం పట్ల గాఢానురక్తితో జీవించడమూ, సాంద్రతరంగా ప్రేమ నిచ్చి ప్రేమను పుచ్చుకోవడమే 'జీవితం వెలుగు అయినప్పుడు మృత్యువు ఆనందమవుతుందని' ఒక తాత్వికుడు అన్నాడు. మరి ఆధునికత ఏమో మృత్యువును ఏవగించుకుంటోంది. ఈ తిరస్కరణే జీవితాన్ని సారహీనం చేస్తోంది. నిజానికి, ఆధునికత భయాన్ని జయించలేదు. నిత్యనూతన సాంకేతికతలతో వెలుగొందుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థలో జీవనసౌఖ్యాలు అమిత ఆకర్షణీయంగా ఉన్నా, ఎంతగా మనకు అందుబాటులో ఉన్నా మనం ఎడతెగని భయంతో జీవిస్తున్నాం. వృద్ధాప్యం మీదపడుతుందనే ఆందోళన, ఆస్తులు, భౌతిక సుఖాలను కోల్పోతామనే భయం, అన్నింటికీ మించి చావు గురించిన చింత. కరోనా విషక్రిమి మనలను మళ్ళీ ఘోరంగా భయపెడుతోంది. హేతుచింతన శిఖరాలూ లోయలను మనం అధిరోహించాం, విశాల దృక్కులతో అవలోకించాంబీ మనోవిజ్ఞానం, ఆధ్యాత్మికతను కలగలిపిన 'జీవిత శిక్షకులు' సమాజ, వైయక్తిక జీవితాలను అమితంగా ప్రభావితం చేస్తున్నప్పటికీ మనం జీవనసమరంలో పరాజితులమై పలాయనం చిత్తగిస్తున్నాం. ఆధునిక నాగరీకులుగా మనం, మన గురించి మనం అనుకుంటున్నంత శక్తిమంతులం కానే కాము. మృత్యువు అనివార్యత జీవనలయలో ఉన్నది. ఈ సత్యాన్ని అంగీకరించి, ఆంతరీకరించుకోవడం శూన్యవాద ప్రేరిత ఆత్మహత్యా సదృశ ధోరణులను చూపడం కాదు. వాక్సిన్లతో మనలను రక్షించడానికి ముందుకు వచ్చిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, డాక్టర్లను అభినందించవలసిన అవసరం లేదని మీరూ, నేను భావిస్తే అది పొరపాటే అవుతుంది. వాక్సిన్ అనంతరం కూడా మన భవిష్యత్తు అజ్ఞాతమనే సత్యాన్ని ఆమోదించగల సామర్థ్యమదిబీ జీవించడమంటే 'రేపటి' గురించి భయపడడం ఎంత మాత్రం కాదు. మరి వాస్తవంగా ముఖ్యమైనది, ఆవశ్యకమైనది ఏమిటి? మీరు, నేను జీవిస్తున్న ఈ క్షణం. ఇదే వాస్తవం. ఆ వాస్తవాన్ని మనం గుర్తించాలి. ఈ క్షణాన్ని, అంటే జీవితం జీవిస్తున్న సమయాన్ని మనం కృతజ్ఞతతో జీవించాలిబీ సంపూర్ణ జాగరూకతతో జీవించాలి. మనం జీవిస్తున్న క్షణపు సజీవతను మనం కోల్పోకూడదు. అది కోల్పోతే ఎన్ని డోసుల వాక్సిన్లూ మనలను రక్షించలేవు. సకల మానసిక అధైర్యాలతో కూడిన మన భయకేంద్రిత జీవనాన్ని అవి మౌలికంగా మార్చలేవు. ఇటువంటి జాగరూకతతోనే మనం బాంధవ్యాల స్ఫూర్తిని అలవరచుకోవాలి. ఎందుకంటే మనం ఇక్కడే, ఇప్పుడే గాఢానురక్తితో, సాంద్రతరంగా జీవితాన్ని జీవించగలగాలి. అప్పుడే పక్షుల కిలకిలరావాలను వినగలుగుతాంబీ ప్రాతఃవేళ ఉదయిస్తున్న సూర్యకిరణాల ఆప్యాయతను సంవేదించగలుగుతాంబీ అవధులు లేని శిశువు నవ్వులో సరిగమలను ఆస్వాదిస్తాం. 'శిశువు చిత్రనిద్రలో ప్రాచీన స్మృతులూచే చప్పుడు' వినగలుగుతాం. ఇటువంటి సాంద్రతర జీవన సందర్భంలోనే అడ్డుగోడలు కట్టిన అహంకార ధోరణులు విడనాడగలుగుతాం. మనం సీతాకోక చిలుకలమవుతాం. ఇనుడిలా ప్రకాశిస్తాంబీ సాగరంలో కెరటాల మవుతాం. మరింత స్పష్టంగా చెప్పాలంటే మనమే విశ్వంగా వికసిస్తాం. ఈ భావోద్వేగాల సంగమం మనలోని అన్నిరకాల భయాలను తొలగిస్తుంది. ప్రేమించే శక్తిని, ప్రేమను అందుకునే విశాలత్వాన్ని సమృద్ధంగా పెంచుతుంది. వైరస్ ప్రతి దానిని అస్థిరపరుస్తుంటే మనం ఎంత భయవిహ్వలతకు గురవుతున్నామో ఊహించుకోండి. ఇది ఒంటరితనపు భయం. సామాజిక దూరం పాటిస్తుండడం వల్ల ఇది మరింత తీవ్రమవుతోంది. మానవ అనుబంధాల ఆప్యాయతలను కోల్పోతామనే భయాన్ని కలిగిస్తోంది. కరోనా సోకిన కళంకాన్ని ఎదుర్కోవలసి వస్తుందనే, ఆసుపత్రిలో ఐసీయులో ఒంటరిగా ఉండిపోవలసివస్తుందనే భయాన్ని అది కలిగిస్తోంది. జీవితం ఒక విరోధాభాసం సుమా! అహంభావ పూరిత అతిశయం ఒక భ్రమ మాత్రమేనని నిర్దాక్షిణ్య వైరస్ మనకు స్పష్టం చేస్తోంది. ఇరుగు పొరుగును, తోబుట్టువులను ప్రేమించి, వారి నుంచి మమకారాన్ని పొందడం కంటే జీవితంలో ముఖ్యమైనది మరేదీ లేదనే సత్యాన్ని వైరస్ స్పష్టం చేస్తోంది. ఆ అవ్యాజానురాగమే అం తిమ వైద్యం. అది, వాక్సిన్ కంటే శక్తిమంతమైన సంజీవని. ఎటువంటి వికృత ప్రపంచాన్ని మనం సృష్టించాం! అపరిమిత అహాలు, నిర్లక్ష్యపూరిత వినియోగదారీ జీవనశైలిబీ టెక్నో–సైన్స్ గర్వాతిశయంతో మనం వేర్పాటుగోడలు నిర్మించుకున్నాం– మృత్యువు నుంచి జీవితాన్ని, అనంతం నుంచి పరిమితాన్ని, ఆత్మ నుంచి దేహాన్ని, కవిత్వం నుంచి హేతువును, జీవన్మరణాల సౌందర్యం నుంచి సైన్స్‌ను వేరు చేశాం. తత్ఫలితమే భయం సర్వవ్యాప్తమవడం, మన జీవితాన్ని అర్థరాహిత్యం ఆవహించడం. 'సాధారణ' పరిస్థితులలో ఆధ్యాత్మిక దారిద్ర్యం నుంచి దాక్కుంటాంబీ వినోదాలలో అతిలాలసతో మునిగి తేలు తాం. ఇప్పుడు భయానక కొవిడ్%--%-19 ఆ సాధారణ పరిస్థితులను చెల్లాచెదురు చేసింది. మనం గతి తప్పాం. సర్వత్రా వాక్సిన్ సామర్థ్యం గురించిన ఆందోళన. మహమ్మారి ప్రభావంతో పెచ్చరిల్లిన నైరాశ్యాన్ని ఎదుర్కొనేందుకు డ్రగ్స్‌పై ఆధారపడడం తదితర కారణాలతో జీవితం తన సమృద్ధ సృజనశీలతను కోల్పోయింది. మహమ్మారితో మనకు దాపురించిన ప్రధాన అస్తిత్వ సంక్షోభమిది. ఇంతకూ ఆధ్యాత్మిక పరివర్తనతో మనలను మనం ఉద్ధరించుకోవడానికి సంసిద్ధంగా ఉన్నామా?


# చదువుకున్న యువత బ్రతుకు పోరు ఆవేదన

పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు మనిషి మధ్యలో చేసేదే బ్రతుకు పోరు. అందులోను చదువుకున్న వాడి బ్రతుకు పోరు ఆవేదన, కష్టాల కన్నీళ్లు చాలా దుర్భరం. తల్లిదండ్రులు తమ పిల్లలు తమలా కాకుండా ఎంతో గొప్పగా ఉండాలని ఎన్నో కలలు కంటారు. వాళ్లు రెక్కడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కూడా ఎంతో కష్టపడి ఫీజులు కట్టి చదివిస్తారు. వారు కూడా ఎన్నో ఆశయాలతో ఆశలతో, ఏదో సాధించాలని కష్టపడి చదివి ర్యాంక్ లు మెరిట్ తో పాస్ అవుతారు. కానీ వారికి అప్పుడు తెలియదు, వారి చదువు నిరర్థకం అని, తర్వాత ఉపయోగపడదు అని తిండి తినకా పస్తులుండి వేలకి వేలు ఫీజులు కట్టి కోచింగ్ లో జాయిన్ అవుతారు. దానికి ఫలితం ఉండదని వారికి తెలియదు పాపం.

ఇవన్నీ పూర్తియ్యాక ఏదో సాధించాలని బయటికివచ్చిన వారి ఆశయాలు, ఆశలు తలక్రిందులవుతాయి. ఎందుకంటే బయటికి వచ్చాక ఉద్యోగాలుండవు. వారు కట్టిన ఫీజులు చేరిన కోచింగ్లు, వృధా అని అప్పుడు తెలుస్తుంది. కానీ ఏమి చేయలేరు. కొంత కాలానికి ఉద్యోగాలు లేక తల్లిదండ్రులని పోషించలేక ఏ పని దొరకకా ఎక్కడైనా కూలి పని చేద్దామన్నా ఇంతకి ముందు ఏమి చేసారని అడిగినా చదువుకున్న అంటే చదువుకున్న వాడివి కూలి పని ఏమి చేస్తావని పని ఇవ్వక పోవడం పంపివేయటం చేస్తారు. సొంతగా ఏమైనా చేయటానికి ఆర్థిక పరిస్థితి చాలక యువత నరకం చూస్తుంది

ఎటు చూసినా ధరలు పెరుగుతాయి వాటిని భరించలేక ఆకలితో అలమటిస్తారు. రోగం వచ్చినా వైద్యం చేయించలెకాచనిపోతున్నా ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు. దీనికి కారణం సరైన సమయానికి ఉద్యోగాలు లేకపోవటం వల్ల చదువుకున్న చదువుకు న్యాయం జరగకపోవటం యువత అనేక మానసిక సంఘర్షణలకు లోనై నలిగిపోతుంది దీనికి కారణం ఎవరు?

వేల రూపాయలు పోసి కోచింగ్ కి వెళ్లినా ఉద్యోగాలు రాకపోవటం తో వారు మనస్థాపం చెంది సమాజం మీద ద్వేషం పెంచుకుంటారు దీనికి కారణం ఎవరు? ఉద్యోగాలు రాక కొందరు పెంచిన వారికి తిండి పెట్టలేక ఆత్మ హత్య చేసుకొని దుఃఖం మిగులుస్తున్నారు. ఇంకొందరు బిక్షాటన చేస్తూ పిచ్చి వాళ్ళుగా మారి మన మధ్యలో తిరుగుతున్నారు మరి కొందరు మనస్థాపంతో అరాచక శక్తులుగా మారి తమ మేధస్సును ఆలోచనలను దేశ వినాశనానికి




మూలమవుతున్నారు. దీనికి కారణం ఎవరు? బాధ్యులు ఎవరు? యువత భవితవ్యం నాశనం అవ్వడానికి కారకులు ఎవరు?

నా చిన్నప్పుడు మా మాస్టారు ఒక మాట చెప్పేవారు మన దేశం అభివృద్ధి చెందుతుంది అని యువత వస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు మరి అలా వస్తున్న యువతకి ఉద్యోగాలు రాక వారి తెలివితేటలను శక్తిని నిర్వీర్యం చేస్తుందెవరు? సకాలంలో ఉద్యోగాలు లేక వారి ఆశలని సజీవ సమాధి చేస్తుంటే వాటి పై దేశం వృద్ధి చెందుద్దా?వయసు మళ్ళిన వారికి ఎందుకు పదవి విరమణ పెంపుదలా?

58 నుంచి 61 పెంపుదల వల్ల ప్రతి యేటా ఉద్యోగాలు వదలరు నిరుద్యోగం పెరుగుతుంది. తర్వాత అయినా అందరికి సమానంగా ఉద్యోగాలు వదులుతారా అంటే వదలరు 5లక్షల మందికి 50వేల ఉద్యోగాలే ఇస్తారు మిగిలిన యువత పరిస్థితి ఏమిటి? చదువు పూర్తి అయ్యాక యువత బయటికి రావాలంటే భయపడుతున్నారు. ఎందుకంటే ఎవరు ఏమి అడుగుతారో ఏమి చెప్పాలో తెలియక యువత ఇంట్లోనే మగ్గిపోతున్నారు. వయసు పెరిగి ఉద్యోగాలు రాక యువత అనేక సమస్యలని ఎదుర్కుంటుంది. దీనికి బాధ్యులు ఎవరు? ఎటు చూసిన ఏ పని కావాలన్నా లంచం తో రాక్షస రాబందుల్లా పీక్కు తినేవారే తప్ప కాపాడేవారు ఎవరు ఉద్యోగాలు ఇచ్చే వారు ఎవరు? ఇలా ఐతే మన యువత రాణించేది ఎప్పుడు ఎందుకు పనికి రాని నిరుద్యోగ భృతి వల్ల ఉపయోగం ఏమిటి దీనితో యువత ని ఇంకా సోమరిగా మార్చటమా వారి లక్ష్యం.

గురజాడ గారు అన్నట్లు..

"దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్"

అంటే మన దేశాన్ని ముందుకు నడిపించేది యువత అలాంటి యువత ని పట్టించుకోకపోవడం తో కొందరు పిచ్చివాళ్ళు అయిపోయి మరికొందరు ఆకలి చావులతో మట్టిలో కలిసిపోతున్నారు ఎంత మేధస్సు ఉన్నా నిరర్థకంగా మిగిలిపోతున్నారు. ఉద్యోగం కావాలంటే డబ్బు,పలుకుబడి లేనిదే ఈ సమాజంలో పని కాదు చదువుకున్న యువత ఉద్యోగాలు లేక దగా పడుతుంటే వారిని కాపాడేది ఎవరు ఆదరించేది ఎవరు? అలాగే శ్రీ శ్రీ గారు అన్న మాట ఒకటి గుర్తుకు వస్తుంది

''ఎముకలు క్రుళ్ళిన వయసు మళ్ళిన
సోమరులారా! చావండి!'' అని అన్నారు.

ఆయనప్పుడు ఎందుకు పనికిరాని యువతని అన్నారు కానీ ఇప్పుడు ఏదో సాధించాలని బయటకి వస్తున్న యువతను అలా తయారు చేస్తుంది ఎవరు? వారి ఆశలను, ఆశయాలని నాశనం చేస్తుంది ఎవరు? దీనికి బాధ్యులు ఎవరు?

ఇప్పుడు యువత పరిస్థితి
"గతం నిరర్థకం
వర్తమానం ప్రశ్నర్థకం
భవిష్యత్తు శూన్యం"

దీనికి కారణం ఎవరు? ప్రైవేట్ ఉద్యోగాలు చేయాలంటే అనుభవం కావాలి లేకుంటే ఇవ్వరు ఒకవేళ ఇచ్చినా జీతం చాలక దేనికి సరిపోక యువత నరకం చూస్తుంది దీనికి కారణం ఎవరు? ఓ యువత ఏ సర్కారు వచ్చినా ఉపయోగం ఏముంది. అవసరానికి వాడుకునే వారు తప్ప మీ జీవితాలని మార్చే వారు ఎవరు సర్కారు మారినా మీ బ్రతుకు గతి మారేనా?

"మేలుకో యువత మేలుకో
చదువుకొని దగా పడిన యువత.!
మేలుకో
నీ ఆశయాలను ఆశలని సమాధి చేసినందుకు
నీ కష్టాన్ని కరెన్సీ నోట్లలో కాల్చివేస్తున్నందుకు
నీ భవిష్యత్తును బంధీఖానా చేస్తున్నందుకు
ఉద్యోగాలని ఎడారిలా ఎండ మావిలా మార్చినందుకు
రాక్షస రాబందుల పద్మవ్యూహం నుండి బయటపడేందుకు
రాబోయే తరాలని రంగుల మయం చేసేందుకు
ఇకనైనా మేలుకో యువత.! "

చదువుకున్న యువత జీవితంలో రాణించాలంటే మహాశక్తి గా ఎదగాలంటే నీ తెలివి పై స్వశక్తి పై ఆధారపడు అంతేకాని చదువుకొని బాగుపడాలంటే నీ చేతికి చిప్పే గతి ఎందుకంటే ఉద్యోగాలు రావు నీ ఆశయాలు, ఆశలు తీరవు అవసరాలు కూడా ఓ యువత గుర్తుంచుకో చదువుకుంటే ఉద్యోగాలు రాక ఏ పని దొరకక చేతికి చిప్పే ఆకలి తో చస్తావు ఉద్యోగం కావాలంటే జ్ఞానం ఉంటే సరిపోదు. డబ్బు పలుకు బడి కూడా ఉండాలి.

"ఓ యువత నేటి సమాజం
రాక్షస రాబందుల పద్మవ్యూహం"
ఓ యువత జాగ్రత్త! ఇకనైనా
మేలుకో

విశ్లేషణ :అనవసరమైన వాటికి డబ్బు ఖర్చు చేస్తూ మళ్ళీ మళ్ళీ వాటికే ఖర్చు చేస్తూ సమయం డబ్బు వృధా చేస్తున్నారు. ఎంత చేసినా అవి ఏదో విధంగా చిన్న విపత్తులకి తక్కువ కాలంలోనే నాశనం అవుతున్నాయి అయినా వీటి వల్ల ఉపయోగం ఏమిటి అదే సమయం డబ్బు యువత కి కేటాయిస్తే వారి మేధా శక్తితో అద్భుతాలు సృష్టిస్తారు. ఖర్చు తగ్గిస్తారు. దేశాన్ని వృద్ధి చేస్తారు కాబట్టి యువత ని కాపాడండి.





## సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కరోనా వ్యాప్తి చెందదా..?

చిలకలూరిపేట,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా మహమ్మారి విజృంభిస్తోన్న ప్రస్తుత తరుణంలో చిలకలూరి పేట సబ్ రిజిస్టార్ కార్యాలయం అధికారుల తీరు విమర్శలకు తావిస్తోంది. కరోనట నిబంధనలు పాటించాలని.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలని.. మాస్కులు ధరించాలని.. ఓ వైపు ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. స్థానిక అధికారులు పట్టణంలో పాక్షిక లాక్ డౌన్ విధించారు. అయితే సబ్ రిజిస్టార్ కార్యాలయం అధికారులు మాత్రం ఆదాయమే పరమావధిగా భావించి కరోనా నిబంధనలు గాలికి వదిలేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గుంపులు గుంపులుగా స్థిరాస్తి క్రయ విక్రయ దారులు ఉంటున్నారు. కార్యాలయం లోపల బయట ఆవరణలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఇది చూసిన ప్రజానీకం ఇలా అయితే ఎలా... సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో కరోనా వ్యాపించదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పనితీరు పై పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## పోలీస్ వారి హెచ్చరిక రేపటి నుండి లాక్ డౌన్



బెల్లంకొండ, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:బెల్లంకొండ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సాయంత్రం 6 నుండి ఉదయం 6 వరకు లాక్ డౌన్ ఉన్నందున రోడ్డు పైన ఇద్దరి కంటే ఎక్కువ గా ఉండకూడదని మెడికల్ షాపులు తప్ప అన్ని షాప్ లు మూసి వేయాలని కరోన నిబంధనలు ఎవరైనా సరే అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెల్లంకొండ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు కరోనా సెకండ్ వే అతివేగముగా గ్రామాలకు కూడా విస్తరిస్తుండటంతో కరోన ఆంక్షలు విధించడం జరిగిందిని ప్రతి ఒక్కరూ ముఖానికి మాక్స్ ధరించాలని లేనియెడల వారిపైన అపరాధ రుసుం విధించడం జరుగుతుందని తెలిపారు.

# పేరు గొప్ప - ఊరు దిబ్బ

### బాపట్లని వైద్యరంగంలో అభివృద్ధి చేయాలి
### అత్యవసర వైద్యం లేక ప్రాణాలు పోతున్నాయి.. మార్పు తేవాలి
### ఈ డిమాండ్ ఎన్నో ఏళ్లుగా బాపట్ల ప్రజలందరిదీ!!



బాపట్ల ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: 1500 సం. చరిత్ర ఉండి, విద్యా, సాంస్కృతిక కేంద్రంగా లిజాతీయ స్థాయి ఘనత కలిగి ఉన్న బాపట్ల యొక్కబీ పరిపాలనా ప్రాధాన్యతా క్రమాన్ని ఒక్కసారి పరిశీలిస్తే..,గుంటూరు జిల్లా పరిధిలోని -..... తెనాలి రెవిన్యు డివిజన్లో ..... కేవలం ఒక మండల కేంద్రం.... గ్రేడ్-2 మునిసిపల్ పట్టణంగా..... మాత్రమే "గుర్తింపు"....బాపట్లకి అసెంబ్లీతో పాటు, పార్లమెంటు నియోజకవర్గ "హెూదా" కూడ ఉంది.... . కాని అభివృద్ధి ఫలాలలో మాత్రం తీవ్ర వెనుకబాటు తనం వేధిస్తోంది. ఏరియ వైద్యశాల మినహా, లిబాపట్లలో వైద్యం అంతంత మాత్రమే, తలనొప్పి, జలుబు, జ్వరాలకి మించి ఎలాంటి ఇతర అనారోగ్యం వచ్చినాు- ఇక ఛలో గుంటూరు తరలింపు కార్యక్రమమే!!!

పాలకులు మారుతున్నారు - పల్లకీలు మారుతున్నాయి. మోసే బోయిలు మాత్రం అలాగే వెనుకబాటుతనం అనుభవిస్తూనే ఉన్నారు.మరి మార్పు ఎప్పుడు..??ఎవరు మొదలు పెడతారు..??ఎలా సాధ్య పడుతుంది, ఈ ప్రశ్నలకి సమాధానం "ఆ ఒక్కడు" చెప్పాడు లిబాపట్లను జిల్లాగా చేస్తా అని. కొందరు నవ్వారు, మరి కొందరు విమర్శించారు. ఇంకొందరు అయ్యే పని కాదన్నారు! ఎవరు ఎన్ని అన్నా, లెక్క చేయక ముందడుగు వేశాడు... భావపురి జిల్లా ఏర్పాటు ఒక్కటే బాపట్లకి సంజీవినిలి అని నొక్కి వక్కాణిం చాడు. పార్టీ అధినేతను ఒప్పించాడు.. ప్రజల్ని మెప్పించాడు. చివరికి పార్లమెంటు కేంద్రాలని జిల్లాలుగా చేసే ప్రకటన ద్వారా బాపట్ల జిల్లా ఏర్పాటుకి మార్గం సుగమం చేశాడు. ఆ లిఒకే ఒక్కడులి ఎవరో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు, లిఒన్ అండ్ ఓన్లీ కోన రఘుపతిలి ు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘుపతి రాబోయే రోజుల్లో ఏర్పాటు కానున్న బాపట్ల జిల్లాలో...... లిబాపట్ల మునిసిపాలిటి ఇప్పటికే గ్రేడ్ -1 కి ఉత్తీర్ణత సాధించిందిలి ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, 500 పడకల వైద్య బోధనాసుపత్రి,నర్సింగ్ కళాశాలలతో పాటు అనేక పరిపాలనా కార్యాలయాలు, జిల్లా అధికారుల నివాసాలు ఇంకా అనేక బృహత్తర పథకాలు "బాపట్ల బాట" పడుతున్నాయి.వైద్యం కోసం ఛలో గుంటూరులి అనే రోజులు పోయి, లిఛలో బాపట్లలి అనే రోజులు రావాలి!! మరో రెండేళ్లలో అలాంటి రోజులు వస్తాయి, అనడంలో సందేహం లేదు,అని అన్నారు

# పేదవాడికి కరోనా వస్తే అన్ని కష్టాలే

### చికిత్స కోసం దవాఖానాకు వెళ్తే లక్షల ఖర్చు
### ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ఉపయోగపడని వైనం
### కరోనా మూసుగులో దోచుకుంటున్న ఆసుపత్రి యాజమాన్యాలు

గుంటూరు బ్యూరో, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:మాయదారి కరోనా సామాన్య మానవుడికి అనగా నిరుపేదలకు కరోనా సోకితే అన్ని కష్టాలే మొదలవుతున్నాయి. చికిత్స కోసం దవాఖానాకు వెళ్తే లక్షలకు లక్షలు ఖర్చు అవుతున్నాయి.సామాన్య మానవుడికి కరోనా సోకింది అంటే కరోనాతో పాటు అప్పులపలు అవ్వవలసిన పరిస్థితి. ప్రభుత్వం జిల్లాలో కొన్ని ఆసుపత్రులను కోవిడ్ ఆసుపత్రులుగా ప్రకటించినప్పటికి సామాన్యుడు వెళితే ఈ ఆసుపత్రిలో బెడ్లు ఖాళీ ఉండవు డబ్బులు ఎక్కువ ఎవరు ఇస్తే వారికే బెడ్లు వారికే చికిత్స అన్నా చందగా కోవిడ్ ఆసుపత్రులు మరయు అని చెప్పవచ్చు. సహజంగా కోవిడ్ వచ్చిన వారు బయపడి చికిత్స కోసం ఆసుపత్రులకు వెళితే టేబుల్ మీద పైసలు పెట్టిన వారికే చికిత్స అందుతుంది. అంతేకాకుండా పేషెంట్ లను కూడా కంగారు పెట్టి ఏవేవోమాటలు చెప్పి వచ్చిన పేషెంట్లను ఐసియు లలో పెట్టటం ఆసుపత్రులకు అలవాటుగా మారింది. రూమ్ అద్దెలు కూడా స్టార్ హెూటల్ గదుల అద్దెలకంటే ఇక్కడ రూముల అద్దెలు ఎక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. పేదవాడి కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు ను మంజూరు చేసింది ఆరోగ్యశ్రీ పథకం కింద కూడా కోవిడ్ సోకిన నిరుపేదలు ఆయా ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం పొందవచ్చు కానీ జిల్లాలోని ఏ ఒక్క కోవిడ్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద కరోనా సోకినా పేదవాడిని చేర్చుకున్న దాఖలాలు లేవు అనేది అక్షర సత్యంగా చెప్పవచ్చు. మాయదారి కరోనా అలసత్వం లేదా అశ్రద్ధతో సోకినప్పటికి ఆసుపత్రిలో చేరి చికిత్సపొంది ఇంటికి వచ్చే పరిస్థితిలో ఆసుపత్రి బిల్లు కట్టేవారికీ మాత్రం కచ్చితంగా గుండెపోటు రావటం ఖయం అని చెప్పవచ్చు. కరోనా సోకినా చాలా మంది వైద్యం చేయించుకునే స్తోమతలేక ఇళ్లల్లోనే ఉంటున్న పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం అని చెపుతుంది. కరోనాతో హెూం క్వారంటీన్లో ఉంది చికిత్స పొందుతున్నవారికీ పి ఎచ్ సి అధికారులు సిబ్బంది హెూం క్వారంటైన్ లకు మందులు సరఫరా చేయాలి కానీ జిల్లాలో ఏ ఒక్క పి ఎచ్ సి అధికారి కానీ ఏఎన్ ఎం లు కానీ మందులు ఇచ్చిన దాఖలాలు కనబడుటలేదు. కరోనా టెస్టులలో కుడా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు ఏదో మాములుగా టెస్ట్ చేసి మూడు రోజుల తరువాత రిపోర్టులను అందిస్తున్నారు. వాస్తవంగా కరోనా వచ్చిన వ్యక్తి అతనికి కరోనా అని తెలుసుకునే లోపే కోమకు వెళ్ళవలసిన పరిస్థితి. ర్యాపిడ్ టెస్టు పల్నాడు ప్రాంతంలో ఎక్కడ ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం లేదు కరోనా అనుమానం ఉన్న వ్యక్తి ప్రైవేట్ వైద్యాశాలకు వెళ్లి 2000 ఫీజు చెల్లించి ర్యాపిడ్ టెస్టు చేయించుకోవలసిన పరిస్థితి నెలకొనిఉంది. ఏదిఏమైనా కరోనా పేదవాడికి సోకింది అంటే పేదవాడు ఆరోగ్యంతో పాటు ఒళ్ళు, ఇల్లు గుల్ల అయి అప్పుల పలు కాకాతప్పదు. ఇటీవల ప్రభుత్వం కోవిడ్ ఆసుపత్రులకు ప్రత్యేక అధికారుల ను నియమించింది ఈ ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా పేదవారికి చికిత్స అందేలా కృషి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు. కరోనా విజ్రూంబిస్తున్న తరుణంలో ప్రభుత్వం మరి కొన్ని ఆసుపత్రులను కోవిడ్ ఆసుపత్రులుగా మర్చి ఆరోగ్యశ్రీ ని కచ్చితంగా అమలు చేసి ప్రతిఒక్క పేదవాడికి చికిత్స అందేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఇప్పటికైనా కరోనా పేరుతో పేదప్రజల నడ్డి విరుస్తున్న ఆసుపత్రి యాజమాన్యలపై చర్య తీసుకొని పేదవాడి ప్రాణాన్ని కాపాడాలని పాలకులను, ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

## మాస్కు లేనివారికి మాస్కులు పంపిణీ చేసిన టూ టౌన్ ఎస్ఐ.రబ్బానీ ఖాన్






ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:నరసరావుపేట, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:నరసరావుపేట పట్టణంలో మాస్క్ లేకుండా రోడ్డు మీద తిరుగుతున్న వారికి టు టౌన్ ఎస్ఐ రబ్బాని ఖాన్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ,జరిమానా విధిస్తూ మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రబ్బానీ ఖాన్ మాట్లాడుతూ కరోనా సెకండ్ వేవ్ ఉదృతంగా ఉన్నందున ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి ,కరోనా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భౌతిక దూరం పాటిస్తూ ప్రజలు నిబంధనలు పాటించాలని కోరారు. గురువారం మధ్యాహ్నం నుండి నరసరావుపేటలో లాక్ డౌన్ సందర్భంగా వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు .

## పిఆర్సి అమలు చేయాలనీ యుటిఎఫ్ ధర్నా



వేటపాలెం, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: పిఆర్సి రిపోర్ట్ వెంటనే విడుదల చేసి, జూలై 2018 నుంచి పిఆర్సి అమలు చేయాలనీ వేటపాలెం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గురువారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల యుటిఎఫ్ శాఖ అద్యక్షులు బుర్ల వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి అమలు చేయాలనీ, లేని పక్షంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. అనంతరం తమ డిమాండ్ పత్రాన్ని ఇంచార్జ్ ఎంపిడిఓ కు సమర్పించడం జరిగిందన్నారు. పిఆర్సి వెంటనే అమలు చేయాలనీ నినాదాలు చేస్తూ ప్లే కార్డ్ ప్రదర్శన నిర్వహించామన్నారు. ఈ ధర్నాకార్యక్రమంలో కార్యదర్శి కె వీరప్రసాద్, జి వెంకటేశ్వర్లు, జి శివశంకర్, ఎల్ శివప్రసాద్, చంద్రారెడ్డి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వ్యాధిని నియంత్రించడానికి ఫుడ్ సప్లిమెంట్స్‌ని ప్రభుత్వం పంపిణీ చేయాలి

### డాక్టరు ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక

అనంతపురం,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వైరస్ ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తుంది. ప్రజల్ని తీవ్రంగా భయాందోనళకు గురి చేస్తుంది, ఎంతో మందిని బలి తీసుకుంది, మరింత మందిని పట్టి పీడిస్తుంది . ఈ నేపథ్యములో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కరోనాను కట్టడి చేయడానికి తీసుకుంటున్న చర్యలు సరైన తరహాలో లేవని అర్థమవుతుంది. గత సంవత్సరం అక్టోబరు నెలలో సెంటర్ ఆఫ్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) లో ప్రారంభించిన క్లోన్ డీల్స్ - పుట్టగొడుగు ఆధారిత ఆహార సప్లిమెంట్ 'కరోన్ ఎయిడ్' ను ప్రారంభించాయి, ఇది కోవిడ్ -19 వ్యాధికి వ్యతిరేకంగా వ్యక్తుల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పసుపులో ఉండే కుర్క్యూమిన్ అనే పదార్థం పుట్టగొడుగుల్లో ఉండే కార్డిసెఫిన్స్ వైరస్ లకు సంబంధించిన క్రొత్త డిఎన్ఏ పోగులు తయారు కాకుండా నిలవరిస్తాయని కనుక్కుంది. ఈ ఆవిష్కరణలు జరిగి ఏడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు. ప్రజలకోసం ఆవిష్కరణలు చేస్తున్న పరిశోధన సంస్థలను నిర్వీర్యం చేసస్తూ, ప్రభుత్వాలు అటువైపు ఆలోచించకుండా స్వదేశీ మరియు విదేశీ ఫార్మా రంగం విజయవంతమయ్యిందిక్లోన్ డీల్స్ పుట్టగొడుగు కార్డిసెప్స్ మిలిటారిస్ నుండి తీసుకోబడిన ఔషధం యొక్క క్లినికల్ ట్రయల్స్ కూడా నిర్వహించి ఫలితాలను బట్టి, రాబోయే నెలల్లో యాంటీ-కోవిడ్ -19 ఔషధాన్ని విడుదల చేస్తుంది. ఈ ఔషధం యొక్క క్లినికల్ ట్రయల్స్ అన్ని దశలు ఇప్పటికే నాగ్పూర్, నవీ ముంబై మరియు భోపాల్ లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ముగిసింది మరియు ప్రయోగాత్మక ఔషధం వచ్చేసిందిఆహార-సప్లిమెంట్, కరోన్ ఎయిడ్ పుట్టగొడుగు కార్డిసెప్స్ మిలిటారిస్‌తో తయారు చేయబడింది, ఇది హిమాలయ ప్రాంతంలో పెరుగుతుంది మరియు యాంటీ-వైరల్, యాంటీ ఏజింగ్, యాంటీ ట్యూమర్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పుట్టగొడుగు పొడి తయారీ కూడా కర్కుమిన్‌తో కలుపుతారు, ఇది కరోన్ ఎయిడ్ యాంటీ వైరల్ ఇమ్యునిటీ బూస్టర్ ఓరల్ సస్పెన్షన్ ఫుడ్ సప్లిమెంట్‌ను తయారు చేయడానికి మరొక క్రియాశీల పదార్థం.కార్డిసెప్స్ మిలిటారిన్ కార్డిసెపిన్ అనే క్రియాశీల పదార్థాన్ని కలిగి ఉంటుంది, ఇది కొత్త డిఎన్ఏ మరియు ఆర్ఎన్ఏ తంతువులు ఏర్పడకుండా నిరోధించడానికి పిలుస్తారు. క్లోన్ డీల్స్ సిసిఎంబి పరిశోధకులతో కలిసి పనిచేశాయి మరియు సెల్-కల్చర్ వ్యవస్థలో %యూ=వా-జశీఎ%-2 యొక్క పెరుగుదలను ఆపడానికి కార్డిసెపిన్ యొక్క శక్తిని స్థాపించాయి.సిసిఎంబి అభివృద్ధి చేసిన కార్డిసెప్స్ మిలిటారిస్‌తో రెండు వేర్వేరు ఉత్పత్తులు ఉన్నాయి. ఒకటి ఫుడ్ సప్లిమెంట్ కోరోన్ ఎయిడ్, మరొకటి డ్రగ్ లేదా యాంటీ వైరల్ రూపంలో ఉంటుంది. సిసిఎంబి మరియు క్లోన్ డీల్స్ పరిశోధకులు ప్రయోగశాలలో సమర్థతను రుజువు చేసినందున, ఉత్పత్తిని ఆహార పదార్థంగా ప్రారంభించటానికి నియంత్రణ అధికారుల నుండి మాకు అనుమతి లభించింది. ఉత్పత్తిని ఔషధంగా అభివృద్ధి చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశామని క్లోన్ డీల్స్ తెలిపింది. కరోనా ఎయిడ్ ను మార్కెట్ చేయడానికి, క్లోన్ డీల్స్ నుండి వచ్చిన బృందం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూూ×%) ఆమోదం పొందింది. ఫార్మా రంగం ఉత్పత్తి హేస్ వ్యాక్సిన్ల మీద సందేహాలను నివృత్తి చేయడంలో ప్రభుత్వాలు విఫలమైనవి. వ్యాక్సిన్ తీసుకుని కొందరు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి, ఇప్పుడు తీసుకుంటున్న వ్యాక్సిన్ల వాళ్ళ దీర్ఘకాలంలో ఏమి జారుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి. రోజు రోజుకు వైరస్ మ్యూటేషన్ అవుతుంది. నేటి వ్యాక్సిన్ రేపటికి పనికిరాదు, వైరస్ మారుతున్నంత సులభంగా వ్యాక్సిన్ కనుక్కోవడం సాధ్యం కాదు. సి సి ఎం బి పరిశోధించి తేల్చిన ఫుడ్ సప్లిమెంట్స్ క్యూర్కుమిన్, గానోడెర్మా వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. వీటిని ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇవ్వాలి. స్వంత డబ్బుతో కొన్నుకొని వాడుకుంటున్న వారిని అడ్డుకోగూడదని కోరడమైనది

# బెల్లంకొండ మండలంలో ఆంక్షలు:తహసిల్దార్ టి.మస్తాన్

బెల్లంకొండ,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ వారి ఉత్తర్వుల మేరకు రేపటినుండి బెల్లంకొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కరోనా ఆంక్షలు ఉంటాయని బెల్లంకొండ తాసిల్దార్ టి.మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు బెల్లంకొండ మండలంలోని కరోనా కేసులు ఉధృతంగా ఉన్నందున నివారణ చర్యలు లో భాగముగా బెల్లంకొండ మండలంలోని గ్రామాలలో దుకాణములు సినిమా హాల్ ఫంక్షన్ హాల్స్ ఇతర వ్యాపారాలు దుకాణముల తెరుచు నియమములను మార్చుతూ ఉత్తర్వులు సినిమా హాల్స్ 50 శాతం ఆకు పెన్సి మాత్రవే నిర్వహించాలని పాలు కూరగాయలు ఇతర అన్ని దుకాణములు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రవే అమ్మకాలు జరపాలని పాలు కూరగాయలు మటన్ చికెన్ దుకాణాల వద్ద భారీ గేట్లు ఏర్పాటు చేయాలని కొనుగోలుదారులు సామాజిక దూరం పాటిన్తా మాన్కు ధరించాలని అలాంటి వారికే విక్రయాలు జరపాలని తెలిపారు మండలంలోని జరుగు తిరునాళ్ల జాతర లలో ఎవ్వరు పాల్గొనకూడదని ఆలయ పూజారులు గుడి పెద్దలు మాత్రమే కోవిడ్ నిబంధనలు పాటిన్తా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ప్రస్తుతం రంజాన్ మాసం కాబట్టి ముస్లిం మత పెద్దలు కోవిడ్ రెండవ దశ ను దృష్టిలో పెట్టుకొని నిర్ణీత సమయం నందు కేవలం ఐదు నుండి పది మంది మాత్రమే ప్రార్ధనలు నిర్వహించాలన్నారు పోలీసులు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ మాస్కో ధరించే విధంగా చర్యలు చేపట్టాలని మా స్కూల్ లేని వాళ్ళకి 100 రూపాయలు జరిమానా విధించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు తోపుడు బండ్లు వారు ఒకే చోట ఉంది అమ్మకాలు జరపరాదని సమదూరం పాటించాలని ప్రభుత్వ ఉద్యోగస్తులు తన కార్యా క్రముల నిర్వాహణ యందు ప్రతి ఒక్కరు మాక్స్ శానిటైజర్ వాడు విధముగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రోజువారీగా కరోనా టెస్టుల పరీక్ష ములు వ్యాక్సిన్ వివరములు పాజిటివ్ కేసులు వివరములు ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటలకు పంపాలన్నారు .

వివాహాలు ఇతర శుభకార్యాలు జరుపువారు తప్పనిసరిగా గా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు ఈ నిబంధనలు సంబంధిత శాఖ అధికారులందరూ తప్పక అమలు చేయాలన్నారు ఈ నిబంధనలు పాటించని వారిపై ప్రస్తుతం అమలులో ఉన్న చట్టము లను అనుసరించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు

## స్వచ్ఛ భారత్ లో పాల్గొన్న బిబిహెచ్ ఎన్.సి.సి విద్యార్థులు




వేటపాలెం, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక బిబిహెచ్ జూనియర్ కళాశాలకు చెందిన 23(%ూ%) బెటాలియన్ ఎన్.సి.సి విద్యార్థులు చీరాల కామాన్డింగ్ ఆఫీసర్ కల్నల్ జి కుమార్ ఆదేశానుసారం వేటపాలెంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి లెఫ్టినెంట్ బండ్ల బాపయ్య శెట్టి మాట్లాడుతూ తమ విద్యార్థులు పంచాయతిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని, రైల్వే స్టేషన్ రోడ్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని సుభ్రపరచడమే కాకుండా విగ్రహాల చుట్టూప్రక్కల చెత్తను ఎరివేసశారన్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులతో పాటు, హై స్కూల్ కో ఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర గుప్త నిధుల తవ్వకాల ముఠా గుట్టురట్టు చేసిన గుంటూరు రూరల్ పోలీసులు

గుంటూరు,ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:గత కొద్ది రోజుల క్రితం మతపరమైన ఆలయాలు మరియు పవిత్ర స్థలాలపై జరిగిన ధ్దాడులను మరియు వివిధ దేవతా మూర్తుల విగ్రహాల ధ్వంసం చేసిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని,ఆ యొక్క అవాంఛనీయ సంఘటనలు మరల పునరావృతం కాకుండా ఉండేందుకు లిగుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపిఎస్ రూరల్ జిల్లా పరిధిలోని ఆలయాల మరియు వివిధ పవిత్ర స్థలాల యొక్క భద్రత మరియు రక్షణ కొరకు ప్రత్యేక నిఘా బృందాలు మరియు నేర నిఘా బృందాలు వంటి వాటిని ఏర్పాటు చేసి పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగినది.ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతేక నిఘా బృందాలు,నేర నిఘా బృందాలు మరియు రూరల్ జిల్లా పోలీస్ అధికారులు ఆలయాల భద్రత మరియు పరిరక్షణ కొరకు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ,పాత నేరస్తులను మరియు నేర స్వభావం కలిగిన వారిపై నిఘా ఉంచుతూ పర్యవేక్షించడం జరుగుతుంది. దీనిలో భాగంగా రూరల్ జిల్లాలోని సత్తెనపల్లి సబ్ డివిజన్,పిడుగురాళ్ల రూరల్ సర్కిల్,బెల్లంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ కోల్లూరు గ్రామములోని లిసుమారు వెయ్యి సంవత్సరాల నాటి పురాతన ఆంజనేయస్వామి గుడి (ప్రస్తుతం స్వామి వారి విగ్రహాన్ని బెల్లంకొండ అడ్డ రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో పునఃప్రతిస్ట చేయడం జరిగినది)లి ఆవరణము యొక్క సమీపములో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపే లిఅంతరాష్ట్రదొంగల ముఠానులి అదుపులోకి తీసుకుని లిరూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపిఎస్ ఆదేశాల మేరకు, లిసత్తెనపల్లి సబ్ డివిజనల్ అధికారి %=%.విజయ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పిడుగురాళ్ల రూరల్ సర్కిల్ సీఐ ఆంజనేయులు ఆధ్వర్యములో లిసత్తెనపల్లి డిఎస్పీ కార్యాలయ ఆవరణములోలి అరెస్టు చేసిన ముద్దాయిలను మీడియా ముందుకు కనపరచడం జరిగినది.ఈ సందర్భముగా సత్తెనపల్లి డిఎస్పీ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాలు మరియు కట్టడాల్లో భారీ ఎత్తున గుప్తనిధుల మరియు నిక్షేపాలు ఉంటాయని,వాటిని వెలికితీసి విక్రయించడం వలన స్వల్పకాలంలో సులభముగా అధిక మొత్తములో ధనము సంపాదించవచ్చు అని ఉద్దేశముతో లిఅంతరాష్ట్ర గుప్త నిధుల దొంగల ముఠాలి సంచరిస్తున్నారు అని సమాచారం మేరకు నిఘా పెట్టడం జరిగినదని,దీనిలో భాగముగా లి22.04.2021 తేదీన సుమారు 12 గంటల సమయములో బెల్లంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోల్లూరు గ్రామ సమీపంలోని యెద్దుల బొడు అనే ప్రదేశములో 5గురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించుచుండగా,వారినీ అదుపులోకి తీసుకుని విచారించడం జరిగినదని తెలిపారు.ఈ విచారణలో కోల్లూరు గ్రామములోని పురాతన ఆంజనేయస్వామి ఆలయ ఆవరణము యొక్క సమీపములో గుప్తనిధులు ఉన్నాయని,వాటిని వెలికితీసి, విక్రయించి తక్కువ సమయములో సులభముగా ధనము సంపాదించవచ్చు అనే దురుద్దేశంతో ముద్దాయిలు రావడం జరిగినది తెలిపారు.వీరు ఇదే ప్రాంతములో 10 నెలల క్రితం తవ్వకాలు జరిపారని అప్పుడు వారికి ఏమి లభ్యం కాలేదని తెలియవచ్చినదని,తరువాత వర్షాల కారణముగా ఆ ఆలయము నీటిలో మునిగి పోవడం వలన తవ్వకాలు జరపడం కుదరక మరల నీటి మట్టం తగిన తరువాత తవ్వకాలు జరుపవచ్చు అనే ఉద్దేశముతో మరల రావడం జరిగినదని తెలిపారు.లోతుగా దర్యాప్తు జరిపిన పిమ్మట ఈ అంతరాష్ట్ర దొంగల ముఠా లికొండవీడు కోటపైన మరియు కర్నూల్ జిల్లా ఆత్మకూరులో కూడా గుప్త నిధుల కొరకు తవ్వకాలు జరిపినట్లు తెలియవచ్చిందిలి అని తెలిపారు.దానిపై విచారణ జరపగా వారికి ఏటువంటి నిధులు దొరకలేదని తెలిసిందని,వీరితో పాటు ఇంకా 3 ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేయవలసి ఉన్నదని,వీరందరినీ రేపు సత్తెనపల్లి కోర్టు నందు రిమాండ్ నిమిత్తం హాజరు పరుస్తామని డిఎస్పీ తెలిపారు.ఈ సందర్భముగా డిఎస్పీ మాట్లాడుతూ లిరూరల్ జిల్లా ఎస్పీ విశాల్ గున్ని ఐపిఎస్ ఆదేశాల మేరకు రూరల్ జిల్లా పరిధిలోనీ లి3403 ఆలయాలలో 3826 సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని,వీటిలో 1534 ఆలయాలను %యఱశీ% టాగింగ్ కూడా చేయడం జరిగినదనీ,లి రాత్రింబగళ్ళు పోలీస్ సిబ్బంది ఆలయాల పరిసర ప్రాంతాల్లో గస్తీ తిరుగుతూ పర్యవేక్షించడం జరుగుతుందని,కావున ఏటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా రూరల్ పోలీస్ శాఖ ఆలయాల భద్రత విషయములో తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇటువంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ,సులభమైన మార్గాలలో డబ్బు సంపాదించవచ్చు అనే దురుద్దేశంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి జైలు పాలు కావద్దని సూచించారు. లిఇటువంటి నేరాలకు పాల్పడే వారి యొక్క సమాచారం ఉన్నాగాని,లేదా ఎక్కడైనా ఇటువంటి నేరం జరుగుతున్నది అని గానీ తెలిసిన వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారులకు గానీ,లేదా డయల్ 100 గానీ,లేదా గుంటూరు రూరల్ జిల్లా వాట్సప్ హెల్ప్ లైన్ 8866268899 నంబర్ కు గానీ సమాచారాన్ని అందివ్వాలనిలి ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగినది.




## నేటి నుంచి రొంపిచర్ల మండలంలో మధ్యాహ్నం వరకే వ్యాపారములు నిర్వహణ



రొంపిచర్ల: ప్రజాపాలన:రొంపిచర్ల మండలంలో కరోనా కేసులు పెరుగుతున్న కారణంగా శుక్రవారం నుండి మధ్యాహ్నం వరకే వ్యాపారములు నిర్వహించుకోవాలని ఎస్ఐ పి.హజరత్తయ్య గురువారం తెలిపారు.మండలంలో అన్ని గ్రామాలలోగల హొటళ్ళు టీస్టాళు ్ళ చిల్లరకొట్లు ఫ్యాన్సీ షాపులు తోపుడు బండ్లు ఉదయం 7గంటలనుండి మధ్యాహ్నం 3గంటలవరకు మాత్రమే నిర్వహించాలని అన్నారు మధ్యాహ్నం 3గంటల తరువాత మూసివేయాలని అన్నారు.లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.అదే విధంగా ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించి సామాజికదూరం పాటించాలని అన్నారు.మాస్కులు లేకుండా బయటకు వస్తే అపరాధరుసుము విధిస్తామని అన్నారు మండలంలో కరోనా నివారణకు పోలీసుశాఖకు ప్రజలు సహకరించాలని ఆయనకోరారు.

## విజయవాడలో పెరుగుతున్న కరోనా మరణాలు



విజయవాడ: నగరంలో కరోనా పాజిటివ్ కేసులతో పాటు మరణాల సంఖ్య పెరుగుతోంది. కరోనా రోగుల మృతదేహాలతో శ్మశానాలు నిండిపోయాయి. దీంతో అంత్యక్రియలకు ఆలస్యం అవుతోంది. కరోనా సోకడంతో అందరూ ఉన్నా అనాథల్లాగా కరోనా మృతదేహాలు పడి ఉన్న పరిస్థితి నెలకొంది. కరెంటు మిషన్ ద్వారా రోజుకు పది మృతదేహాలు మాత్రమే ఖననం చేస్తున్నారు. అంత్యక్రియలు కూడా చేయలేని దుస్థితి ఏర్పడటంతో ఆత్మీయులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇతర శ్మశాన వాటికల్లో పుల్లలపై దహనం చేసే పరిస్థితి ఏర్పడింది. అర్ధరాత్రి కూడా మృతదేహాలను తగులపెడుతూ ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## మండల స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుపై అవగాహనా సదస్సు

వేటపాలెం, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రామన్నపేట-2 రైతు భరోసా కేంద్రంలో రైతు ప్రకాశం- మండల స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుపై గురువారం గ్రామా కర్యానిర్వాహక సభ్యులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి ఐ కాశివిశ్వనాద్ అధ్యక్షత వహించి ఉత్పత్తిదారుల సంఘాల గురించి పూర్తిగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ శ్రీమతి సుధారాణి మాట్లాడుతూ తైవాన్ జామ, మల్లె తోటలకు ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ స్కీం ల గురించి వివరించడం జరిగింది. అనంతరం అంధ్ర ప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఏంఐఎఓ షేక్ నాగూర్ షరీఫ్ వ్యవసాయ భూముల్లో వాడే స్పింకర్లర్స్, మిని స్పింకర్లర్స్ గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. పశు సంవర్ధక శాఖ డాక్టర్ భాగ్యరాజ్ అముల్ పాల ఉత్పత్తి దాని వలన రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. అలాగే మండల స్థాయి వ్యవసాయ కమిటి సమావేశంలో ఖరిఏఫ్ 2021 అమలు చేయవలసిన సున్నావడ్డీ రుణాల గురించి, ఉచిత విద్యుత్ కోసం రైతుల ఆదార్ అనుసంధానం గురించి,ఇంకా ప్రారంభంకాని రైతు భరోసా కేంద్రాల గురించి సమవేశంలో చర్చించడం జరిగిందని వ్యవసాయాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎఈ భాస్కర్, మార్కెట్ కమిటీ సెక్రెటరి ప్రసాద్, పల్లపోలు శ్రీనివాసరావు, చుండురి వాసు, అందె కృష్ణ, జంగిలి వెంకట రామారావు, పులి సోమయ్య, వ్యవసాయ సహాయకులు సౌమ్య, శిరీష, సునీల్, జ్యోతి, మనీషా, కావ్య, వినయ్, సాంబశివరావు, కుసుమ తదితరులు పాల్గొన్నారు.









# వైయస్సార్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం.. రైతుల సంక్షేమమే మా లక్ష్యం

## నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రొంపిచర్ల, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్ఆర్ ప్రభుత్వం రైతుల రైతుల ప్రభుత్వం అని రైతుల సంక్షేమానికి కోట్ల రూపాయల నిధులు కేటాయించి రైతులను ఆదుకుంటామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రొంపిచర్ల మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న శెనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న పంటను మార్కెటట్ బ్లడ్ లోనే యాడ్ లోనే కొనుగోలు చేస్తుందని క్వింటాకు 1850 చొప్పున కొనుగోల్లు చేస్తుందని అన్నారు . ప్రతి రైతుకు ఎకరానికి 15 వేల రూపాయలు లాభం చేకూరుతుందని అన్నారు. .ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో ప్రత్తి పంటను కొనుగోలు చేస్తుందని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన దగ్గరినుండి ఇప్పటివరకు 1300 కోట్లతో ధాన్యాలను కొనుగోలు చేశామని అన్నారు .చంద్రబాబు లాగా రైతులను మోసం చెయ్యలేమని జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఉచిత కరెంటు ఇస్తూ రైతులను ఆదుకున్న అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రైతులు పండించే పంట వరి, మొక్కజొన్న, వేరుశెనగ పంటలను ప్రభుత్వం మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తుందని రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లోమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వరికూటి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి పిల్లి ఓబుల్ రెడ్డి , రొంపిచర్ల మండల నాయకులు, అధికారులు రైతు సోదరులు పాల్గొన్నారు.





# మళ్లీ జనాల్లోకి లాలూ



పాట్నా, ఏప్రిల్ 22, ప్రజాపాలన ప్రతినిధి:లాలూ ప్రసాద్ యాదవ్ .. భారత తాజా రాజకీయ చరిత్రలో పరిచయం అవసరం లేని పేరు. వినోదాన్ని పండిస్తూ సీరియస్ రాజకీయాలను తన చుట్టూ తిప్పుకున్న నాయకుడు. గడచిన ముప్ఫై సంవత్సరాల్లో అనేక కీలక పరిణామాల్లో తనదైన ముద్ర వేసిన లీడర్. ప్రజలతో కనెక్ట్ కావడమెలాగో తెలిసిన క్రౌడ్ పుల్లర్. ఆంగ్ల, హిందీ భాషల్లో అనర్గళమైన ప్రతిభ ఉన్నప్పటికీ భోజ్ పురి యాసలో జనసమూహంలోనూ, జాతీయ రాజకీయాల్లోనూ చక్రం తిప్పిన బిహారీ వాలా లాలూ ప్రసాద్ యాదవ్. ఒక నాయకుడు ఎలా ఎదగవచ్చో, ఎక్కడ దెబ్బతింటాడో, ఏం చేయవచ్చునో, ఏం చేయకూడదో చూసి నేర్చుకోవడానికి ఒక ప్రతీకగా కనిపిస్తారు లాలూ ప్రసాద్ యాదవ్. మూడున్నర సంవత్సరాలుగా జైలులో ఉన్న లాలూ బెయిల్ పై విడుదలై మళ్లీ జనసమూహంలోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. సామ్యవాద భావజాలంతొ మొదలైన లాలూ రాజకీయ ప్రస్థానం, అవినీతి మరకలతో జైలు గోడల మధ్య బందీ కావడానికి దారి తీసిన వైనం నేటి నాయకులకు ఒక గుణపాఠమే. జబ్ తక్ సమోసా మే ఆలూ తబ్ తక్ బీహార్ మే లాలూ ' అంటూ తన రాజకీయ కరిష్మాను స్వాతిశయంగా ప్రకటించుకున్న నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్. ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ పోకడలను ఎదిరించి నిలిచిన యువతరం నేతలలో ఆయన ఒక ప్రముఖుడు. లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ అనుచరునిగా , విద్యార్థి నేతగా రాజకీయ జీవితం ప్రారంభించిన లాలూ ప్రసాద్ 29 ఏళ్లకే లోక్ సభలో అడుగుపెట్టారు. విశాల బిహార్ కు ముఖ్యమంత్రిగాను పనిచేశారు. సామ్యవాద సమాజం, రామ్ మనోహర్ లోహియా వంటి వారి ఆశయాలతో తొలి అడుగులు పడ్డాయి. మాస్ లీడర్ గానే కాకుండా మంచి పరిపాలకునిగాను పేరుంది. నష్టాలలో ఉన్న రైల్వే శాఖను లాభాల బాట పట్టించారు. అతని పరిపాలన విధానం బిజినెస్ స్కూళ్లకే పాఠంగా మారింది. ప్రభుత్వ రంగ సంస్థలు అందులోనూ ప్రజా రవాణా వంటివి లాభాలలోకి రావడం మామూలు విషయం కాదు. నితీశ్ కుమార్, మమతా బెనర్జీ వంటి వారికి సాధ్యం కానిది కేంద్రమంత్రిగా తాను చేసి చూపించారు. అందులోనూ ప్రజాకర్షణీయమైన విధానంలో తన క్రెడిట్ తాను తెచ్చుకుంటూనే లాభాలు సాధించడం విశేషం. పేదలు ఏసీ ప్రయాణాలు చేయాలంటూ గరీబ్ రథ్ రైళ్లు ప్రవేశ పెట్టారు. మట్టి గ్లాసులలో టీ ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం విధించారు. ఇలా మాస్ అండ్ క్లాస్ కలగలిపి తన దైన రాజకీయ చమక్కులు చేయడం ఆయనకే చెల్లింది. ఒకానొక దశలో ఇండియాలోనే మోస్టు పాపులర్ పొలిటిషియన్ గా లాలూ ప్రసాద్ యాదవ్ గుర్తింపు తెచ్చుకున్నారు. భారతదేశంలో కులపరమైన సమీకరణలు స్వాతంత్ర్యం పూర్వ కాలం నుంచి ఉన్నాయి. వీటిని నాయకులు తెలివిగా వాడుకుంటూ వస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా ఓట్లను తెచ్చుకునేందుకు రకరకాల విన్యాసాలు చేస్తుండేవారు. కానీ ప్రత్యక్షంగా కులం పేరు చెప్పకుండా ఇతర వర్గాలకు దూరం కాకుండా ఎత్తుగడలు వేసేవారు. కానీ లాలూ ప్రసాద్ యాదవ్ ఈ ముసుగు తీసేశారు. తాను యాదవ సామాజిక వర్గం నుంచి నాయకుడినని బహిరంగంగా చాటి చెప్పడం భారత రాజకీయాలలోనే సంచలనం. ముస్లిం, యాదవ్ కాంబినేషన్ తో ఒక దుర్భేద్యమైన రాజకీయ దుర్గాన్ని నిర్మించుకున్నారు. ఆ తర్వాత ఇతర రాష్ట్రాల్లోనూ రాజకీయ నేతలు కులపరంగా మొహమాటాలు విడిచిపెట్టి కుంపట్లు పెట్టడానికి లాలూ ప్రసాద్ యాదవ్ ఒక దిక్సూచిగా నిలిచారనే చెప్పాలి. అది పాజిటివ్ అంశమా? నెగటివ్ అంశమా? అనేది పక్కన పెడితే ముసుగులు తొలగించి వేశారు. తన పాలనలో అనేక రకాల కుంభకోణాలు వెలుగు చూశాయి. ముఖ్యంగా పశువుల దాణా కుంభకోణం రాజకీయంగా లాలూ జీవితంలో అతిపెద్ద మచ్చగా మిగిలింది. నాయకులు పశువుల గడ్డి కూడా వదలకుండా తింటారనేదానికి ప్రతీకగా మారిపోయింది. దీనిని ఆసరాగా చేసుకుంటూ లాలూ మీద, ఇతర రాజకీయ నాయకుల మీద వచ్చిన సెటైర్లు, కార్టూన్లకు లెక్కే లేదు. అవినీతి మరకలు, కుల సమీకరణలు, రాజకీయ విన్యాసాలు ఏ విధంగా ఉన్నప్పటికీ సైద్ధాంతికంగా లాలూ ప్రసాద్ యాదవ్ ను స్ట్రాంగ్ మేన్ గా నే చెబుతుంటారు. బీజేపీ వ్యతిరేక అజెండాకు ఆయన ఒక సింబల్. మెజార్టీ మత వాదాన్ని నిరోధించడానికి తొలి దశలోనే ప్రయత్నించారు. 1990లలో రామ మందిర నిర్మాణం కోసం సాగిన అద్వానీ రథ యాత్ర రాజకీయంగా దేశవ్యాప్తంగా దుమారం రేపింది. హిందూ వాద శక్తుల్లో ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. బిహార్ ముఖ్యమంత్రిగా అద్వానీ రథ యాత్రను అడ్డుకుని , అంతటి జాతీయ నేతను అరెస్టు చేయించిన ఘనత లాలూ ప్రసాద్ యాదవ్ కే దక్కుతుంది. ప్రజల్లో ఏర్పడే వ్యతిరేకతను కూడా లెక్క చేయకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఆయన రాజకీయ లెక్కలు ఆయనకున్నాయి. యాదవ్, ముస్లిం ఓట్లు సంఘటితమై తనను కాపాడతాయనే విశ్వాసంతోనే ముందడుగు వేశారాయన. ఆయన అంచనా నిజమైంది. మరోవైపు రాష్ట్రంలో బీజేపీ క్రమేపీ బలపడటానికీ ఈ చర్య దోహదం చేసింది. బిహార్ లోనూ, జాతీయంగా నూ బీజేపీకి వ్యతిరేకంగా జట్టు కట్టడంలో లాలూ ప్రసాద్ మొదటి వరసలో నిలుస్తారు. వృద్ధాప్యంలో కేసులను ఎదుర్కొంటూ రాజకీయ చరమాంకానికి చేరారు లాలూ ప్రసాద్ యాదవ్. అయితే అతను వేసిన రాజకీయ మూలాలు మాత్రం బిహార్ లో గట్టిగానే ఉన్నాయి. బిహార్ లో ఇంకా బీజేపీ సొంతంగా అధికారం చేపట్టలేకపోవడానికి లాలూ యాదవ్ ప్రతిఘటనాత్మక వ్యూహాలు ఒక కారణంగానే చెప్పాలి. ఇప్పుడు జైలు నుంచి బెయిల్ పై బయటికి వచ్చినంత మాత్రాన లాలూ ప్రసాద్ యాదవ్ స్వచ్ఛమైన నాయకునిగా కీర్తి ప్రతిష్ఠలేమీ పొందలేరు. ఎంత పెద్ద నాయకుడైనా తప్పులు చేస్తే దండన తప్పదు. ఇందుకు ఇప్పటికే లాలూ గడిపిన జైలు జీవితం నిదర్శన. అలాగని రాజకీయ రంగంలో ఆయన అందించిన సేవలనూ మరిచిపోలేం. ఇందిర నియంతృత్వానికి వ్యతిరేకం గా పోరాడిన తీరు, బీజేపీ సైద్ధాంతిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిలుస్తున్న వైనం మాత్రం కచ్చితంగా లాలూ అంకితభావాన్ని పట్టి చూపుతాయి. ఒకవైపు మాయావతి, ములాయం సింగ్ యాదవ్, శరద్ పవార్ వంటి నాయకులు సైతం బీజేపీకి ప్రత్యక్షంగా, పరోక్సంగా సరెండర్ అయిపోతున్నారు. అయినా లాలూ మాత్రం తనదైన పంథాలో పోరు సాగిస్తూనే ఉన్నారు. అదే ఆయన జీవన వైశిష్ట్యం.

# చేతులు కాలాక... ఆకులు పట్టుకున్న..

తిరువనంతపురం, ఏప్రిల్ 22, :అనుభవమైతేగానీ తత్వం బోధపడదన్నది పాత తెలుగు సామెత. సీపీఎం కేరళ శాఖకు ఈ సామెత ఇప్పుడు చక్కగా వర్తిస్తుంది. రాష్ట్రంలోని ప్రముఖ హిందూ దేవాలయమైన శబరిమల విషయంలో గతంలో చేతులు కాల్చుకున్న ప్రస్తుత పినరయి విజయన్ ప్రభుత్వం ఇప్పుడు ఆకులు పట్టుకునే పనిలో నిమగ్నమైంది. సిద్ధాంతాలు, విధానాలను పట్టుకుని ఎన్నికల వేళ వేలాడితే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని కాస్త ఆలస్యంగా అయినా అర్థం చేసుకుని ఆ మేరకు అడుగులు వేసింది సీపీఎం సర్కార్. శబరిమల విషయంలో గతంలో భక్తుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు స్వయంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు సన్నిహితుడైన కె.సురేంద్రన్ క్షమాపణలు చెప్పడం ద్వారా హిందూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించారు. క్షమాపణ అక్కర్లేదని స్వయంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతా?రం ఏచూరి స్పష్టం చేసినా సురేంద్రన్ తన ప్రకటనకు కట్టుబడి ఉండటం విశేషం. ఈ పరిస్థితి కారణం తెలియాలంటే ఒక్కసారి 2018, 2019ల్లోకి ఒక్కసారి వెళ్లాలి. ఒక వయసుగల మహిళల కు సంబంధించి శబరిమల ఆలయ ప్రవేశం విషయంలో హిందూమత సంప్రదాయం ప్రకారం కొన్ని ఆంక్షలు ఉన్నాయి. ఇవి చెల్లవంటూ 2018లో సుప్రీంకోర్టు తీర్పిచ్చింది. ఎవరైనా వెళ్లవచ్చంటూ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. సహజంగానే ఆస్తికత్వాన్ని నిరసించే సీపీఎం సర్కార్ ఈ తీర్పును అందివచ్చిన అవకాశంగా భావించింది. తీర్పు అమలు పేరుతో కొంతమంది మహిళల ఆలయ ప్రవేశానికి సహకరించింది. వారికి పోలీసు రక్షణ కూడా కల్పించింది. సహజంగానే సంప్రదాయవాదులు దీనిని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్ద సంఖ్యలో అరెస్టులు జరిగాయి. తమ మత సంప్రదాయాలను, ఆచారాలను సర్కార్ ఉద్దేశపూర్వకంగానే దెబ్బతీసినట్లు మెజార్టీ హిందువులు భావించారు. దీని ఫలితం 2019 ఎన్నికల్లో కనపడింది. మొత్తం 20 సీట్లకు గాను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) 19 కైవశం చేసుకోగా సీపీఎం ఒక్క స్థానంతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. నాటి చేదు అనుభవం ప్రస్తుత ఎన్నికల్లో ఎక్కడ పునరావతమవుతుందోనని భయపడిన పినరయి విజయన్ ప్రభుత్వం ఒక్కసారిగా తన విధానాన్ని మార్చుకుంది. తమది హిందూత్వ అజెండాగా చెప్పుకునే బీజేపీ, మధ్యేమార్గంగా వ్యవహరించే హస్తం పార్టీ ఎక్కడ లబ్ధి పొందుతాయోనన్న భయం ఈ పరిస్థితికి కారణమని చెప్పక తప్పదు. కేరళలో హిందువులు, క్రైస్తవులు, ముస్లిములు ఉన్నప్పటికీ మెజార్టీ ప్రజలు హిందువులే. వీరంతా శబరిమల అయ్యప్ప స్వామిని విశ్వసిస్తారు. ముఖ్యంగా నాయర్ సామాజిక వర్గం వారు ఈ విషయంలో ముందుంటారు. ఒక్క కేరళ హిందువులే కాదు, దేశవ్యాప్తంగా గల హిందువులు అయ్యప్ప మాలలు ధరించి శబరిమల వస్తుంటారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఏటా పెద్దసంఖ్యలో భక్తులు వెళుతుంటారు. ప్రజల మనోభావాల ముందు చట్టాలు, కోర్టులు, రాజ్యాంగాలు, నిబంధనలు నిలబడవని గ్రహించిన పినరయి విజయన్ తన విధానాన్ని మార్చుకుని ప్రాప్త కాలజ్ఞతను ప్రదర్శించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా మారనట్లయితే మనుగడ కష్టమన్న వాస్తవాన్ని చివరకు అయిష్టంగానే అయినా గుర్తించింది. ఓటర్ల మనోభావాలను మన్నించనట్లయితే రాజకీయంగా కనుమరుగు కావాల్సి వస్తుందన్న తెలివిడిని వామపక్ష ప్రభుత్వం ప్రదర్శించింది. ఇంతచేసినా రేపటి ఎన్నికల్లో ఓటర్ల వైఖరి ఎలా ఉంటుందనేది ప్రశ్నార్థకమే.

# కరోనా వ్యాక్సిన్ సక్సెస్ ఫుల్ గా పని

ముంబై, ఏప్రిల్ 22 :కోవిడ్ టీకా తీసుకున్న తరువాత కొందరు చనిపోతున్న విషాదకర వార్తలతో అనేక భయాందోళనలు నెలకొన్నాయి. దీంతో వ్యాక్సిన్ తీసుకునేందుకు చాలా మంది వెనకాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఐసిఎంఆర్ సంచలన డేటా విడుదల చేసింది. కోవాక్సిన్ రెండు మోతాదులు తీసుకున్న వారిలో దాదాపు 0.04 శాతం మంది మాత్రమే కోవిడ్ –19 కు పాజిటివ్ సోకినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం తెలిపింది. అలాగే కోవిషీల్డ్ యొక్క రెండు మోతాదులు తీసుకున్న తర్వాత 0.03 శాతం మందికి పాజిటివ్ అని తేలింది. సంక్రమణ పురోగతిపై ఈ డేటాను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) విడుదల చేసింది. అంటే కరోనా వ్యాక్సిన్ వేసిన తరువాత ప్రజలు వ్యాధి బారిన పడుతున్నప్పటికీ వ్యాధి తీవ్రంకాకుండా నిరోధిస్తుందని ఐసీంఆర్ డేటా తేల్చింది. ప్రతి 10 వేల మందిలో సగటున కేవలం నలుగురు, కొవిషీల్డ్ తీసుకున్న వారిలో కేవలం ముగ్గురు మాత్రమే కరోనా బారిన పడినట్లు బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా చూస్తే కొవాగ్జిన్ రెండు డోసులు తీసుకున్న మొత్తం 17,37,178 మందిలో కేవలం 695 మంది (0.04 శాతం) మాత్రమే కొవిడ్ బారిన పడ్డారు. ఇక కొవిషీల్డ్ తీసుఉన్న మొత్తం 1,57,32,754 మందిలో కేవలం 5,014 మందికి మాత్రమే కరోనా సోకినట్లు ఈ డేటా తేల్చింది. వ్యాక్సిన్ సామర్థ్యంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న వారికి ఈ గణాంకాలే సమాధానం చెబుతున్నాయి. ఓవరాల్‌గా తీవ్రమైన అనారోగ్యం విషయానికి వస్తే ఇండియాలో ఉపయోగిస్తున్న వ్యాక్సిన్‌లు వంద శాతం సమర్థంగా పని చేస్తున్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. సెకండ్ వేవ్ దేశాన్ని చుట్టుముట్టిన ఈ సమయంలో ఇవి ఊరట కలిగించేవే. ఇక కేవలం ఒకే డోసు తీసుకున్న వాళ్లలో కరోనా బారిన పడిన వాళ్ల సంఖ్యను కూడా ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు కొవాగ్జిన్ ఒక డోసు తీసుకున్న వాళ్ల సంఖ్య 93,56,436 కాగా.. అందులో 4208 మంది (0.04 శాతం) కరోనా బారిన పడ్డారు. ఇక కొవిషీల్డ్ ఫస్ట్ డోసును 10,03,02,745 మంది తీసుకోగా.. వారిలో 17,145 మంది(0.02 శాతం)కి కరోనా సోకింది.






## 15 ఏళ్లు..పుతిన్

మాస్కో, ఏప్రిల్ 22, :రష్యా అధ్యక్షుడు పుతిన్ మరింత స్ట్రాంగ్ అయ్యారు ఇటీవల వచ్చిన కొత్త చట్టంతో ఆయన మరో 15 ఏళ్ల పాటు రష్యా అధ్యక్షుడిగా పుతిన్ కొనసాగనున్నారు. అంటే రష్యా అధ్యక్షుడిగా పుతిన్ 2036 వరకూ ఉంటారన్న మాట. ప్రస్తుతం పుతిన్ వయసు 68 ఏళ్లు. అంటే మరో పదిహేనేళ్లు? 83 ఏళ్ల వరకూ ఆయన రష్యా అధ్యక్షుడిగా కొనసాగుతారు. ఇప్పటికే రష్యాలో పుతిన్ రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నారు. రాజ్యాంగ సవరణతో పుతిన్ అధ్యక్ష పదవీకాలాన్ని పెంచుకోగలిగారు. గత ఏడాది రష్యాలో రాజ్యంగ సవరణపై ప్రజాభిప్రాయాన్ని నిర్వహించారు. దాదాపు అత్యధిక శాతం మంది ప్రజలు పుతిన్ ను పదవిలో కొనసాగడానికి మద్దతు పలికారు. రాజ్యంగ సవరణ కు మద్దతుగా దాదాపు 76 శాతం మంది ప్రజలు మద్దతు పలకడంతో రష్యా అధ్యక్షుడిగా పుతిన్ 2036 వరకూ కొనసాగే అవకాశం లభించింది. రష్యా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ 2000 సంవత్సరంలో చేపట్టారు. 2008 నాటికి పదవీ కాలం పూర్తయినా తర్వాత ప్రధాని అయ్యారు. అనంతరం రష్యా అధ్యక్షుడి పదవీ కాలాన్ని నాలుగేండ్ల నుంచి ఆరేళ్లకు పెంచారు. 2012లో పుతిన్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇక ఇక్కడి నుంచి పుతిన్ వెనుదిరిగి చూసుకోలేదు. అధ్యక్షుడి పదవీకాలాన్ని పొడిగించే ప్రతిపాదనను సిద్ధం చేసి రాజ్యాంగ సవరణ చేసి తనకు అనుకూలంగా మలచుకున్నారు. నిజానికి పుతిన్ పదవీకాలం 2024లో పూర్తవుతుంది. అయితే రాజ్యాంగ సవరణ ద్వారా తనకు అనుకూలంగా మలిచారు. పుతిన్ మరో పదిహేనేళ్ల పాటు అధ్యక్ష పదవిలో ఉండటంతో రష్యా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అధ్యక్షుడు తీసుకునే నిర్ణయాలు ఇకపై స్ట్రాంగ్ ఉండబోతున్నాయన్న సంకేతాలు ఇచ్చారు. మొత్తం మీద విపక్షాలను దెబ్బకొడుతూ పుతిన్ రష్యాలో మరింత బలోపేత మయ్యారు.

## కమల్ లో నైరాశ్యం

చెన్నై, ఏప్రిల్ 22, :మిళనాడు ఎన్నికల ఫలితాలపై కమల్ హాసన్ కు కొంత స్పష్టత వచ్చినట్లు అనిపిస్తోంది. అందుకే ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి అలాంటి వ్యాఖ్యలు చేశారనిపిస్తోంది. తన పార్టీకి ఇవే చివరి ఎన్నికలు కావని, ఇది ప్రారంభం మాత్రమేనని కమల్ హాసన్ చెప్పడం తాను పెద్దగా ఈ ఎన్నికల్లో ప్రభావం చూపలేక పోతానని అంగీకరించినట్లయిందని విశ్లేషణలు వెలువడుతున్నాయి. కమల్ హాసన్ తృతీయ కూటమిగా బరిలోకి దిగి అన్ని స్థానాల్లో పోటీ చేశారు. అయితే ప్రధాన పోటీ అన్నాడీఎంకే, డీఎంకే ల మధ్యనే ఉంది. కమల్ హాసన్ ప్రభావం ఈ ఎన్నికల్లో పెద్దగా కన్పించలేదంటున్నారు. కమల్ హాసన్ ఒకరకంగా విపక్ష డీఎంకేకు మేలు చేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. తమిళనాడులో కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యమ్ పార్టీని దాదాపు మూడేళ్ల క్రితం ప్రారంభించారు. అరవింద్ కేజ్రీవాల్ ను పిలిచి మరీ పార్టీని ప్రారంభించారు. అప్పటి నుంచి జరిగిన కొన్ని ఎన్నికల్లో పోటీ చేసినా గెలుపు దక్కలేదు. ఈసారి రజనీకాంత్ పార్టీ పెడితే దానితో కలసి పోటీ చేయాలని కమల్ హాసన్ భావించారు. కానీ రజనీకాంత్ మధ్యలోనే ఆ ఆలోచనను విరమించుకున్నారు. అయినా రజనీకాంత్ మద్దతు తనకు లభిస్తుందనుకున్నారు. సినీ పరిశ్రమ నుంచి ఇద్దరికి మంచి సంబంధాలు ఉండటంతో తనకు మద్దతుగా కనీసం ఒక ప్రకటన అయినా చేస్తారని ఊహించారు. ఒకసారి రజనీకాంత్ ను కలసి మద్దతు కోరారు. అయినా రజనీకాంత్ ఈ ఎన్నికలలో ఎవరికి మద్దతు ప్రకటించలేదు. ఇక కమల్ హాసన్ కూటమి ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేదని ఎన్నికల అనంతరం విశ్లేషణలు రావడంతో క్యాడర్ ను అప్రమత్తం చేసే పనిలో పడ్డారు కమల్ హాసన్. ఇది ప్రారంభం మాత్రమేనని, ముందు ముందు చాలా ఎన్నికలు ఉంటాయని కమల్ హాసన్ చెప్పడాన్ని చూస్తే ఆయన మానసికంగా ఓటమిని అంగీకరించినట్లేనని అంటున్నారు. ఈ ఎన్నికల అనుభవాన్ని ఉప యోగించుకుని భవిష్యత్ కు బాటలు వేసుకుందామని కమల్ హాసన్ చెప్పడం విశేషం.

## కరోనాతో నిమిషానికి ఒకరు...మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22, :కరోనా సెకండ్ వేవ్ ముంచెత్తుతోంది. లక్షల మందికి సోకుతోంది. రోజూ వందల మంది చనిపోతున్నారు. ఆదివారం నుంచి నిమిషానికి ఒకరు చనిపోతున్నారు. గంటకు 10 వేలకు పైగా కేసులు నమోదవుతున్నాయని హెల్త్ మినిస్ట్రీ డేటా వెల్లడిస్తోంది. రోజురోజుకూ ఈ సంఖ్య పెరుగుతోంది. ఏప్రిల్ 1న గంటకు 3 వేల కేసులు, 19 డెత్స్ నమోదు కాగా.. గంటకు 10,895 కేసులు, 62 మరణాలు రికార్డయ్యాయి. సోమవారం నాటికి గంటకు 11,408 కేసులు, 67 మరణాలు నమోదయ్యాయి. మంగళవారం ఏకంగా గంటకు 73 మంది చనిపోయారు. 2,59,170 కొత్త కేసులు వచ్చాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 1,53,21,089కి పెరిగింది. యాక్టివ్ కేసులు 20 లక్షలు దాటాయి. 24 గంటల వ్యవధిలో 1,761 మంది చనిపోయారు. ఇప్పటిదాకా మొత్తం 1,80,530 మంది మరణించారు. వరుసగా 41వ రోజు కూడా యాక్టివ్ కేసులు పెరిగాయి. యాక్టివ్ కేసుల సంఖ్య 13.26 శాతానికి చేరగా.. రికవరీ రేటు 85.56 శాతానికి పడిపోయింది. ఇప్పటిదాకా 26,94,14,035 టెస్టులు చేశామని, సోమవారం ఒక్కరోజే 15,19,486 శాంపిల్స్ పరీక్షించామని ఐసీఎంఆర్ చెప్పింది. మహారాష్ట్ర, ఢిల్లీ సహా 10 రాష్ట్రాల్లోనే 77.67 శాతం కొత్త కేసులు నమోదవు తున్నాయి. డైలీ పాజిటివిటీ రేటు పెరుగుతోంది. ప్రస్తుతం 15.99 శాతంగా ఉంది. మహారాష్ట్ర, చత్తీస్?గఢ్, యూపీ, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లోనే 62.07% కొత్త కేసులు నమోదవుతున్నాయి. పది రాష్ట్రాల్లోనే 82.74 % కొత్త డెత్స్ రికార్డవుతున్నాయి. మంగళవారం మహారాష్ట్రలో 351 మంది, చత్తీస్?గఢ్?లో 240 మంది చనిపోయారు. ఇప్పటిదాకా 13 కోట్ల వ్యాక్సిన్ డోసుల పంపిణీ పూర్తయింది. మొత్తం డోసుల్లో 60% 8 రాష్ట్రాల్లోనే పంపిణీ జరిగింది.

## సినిమా సోర్ట్

## జోరుతగ్గిన సమంత.. తగ్గించిందా..? తగ్గించేశారా?



'సమంత..' తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాప్ స్టార్ గా ఏళ్ల తరబడి వెలుగొందిన హీరోయిన్. నిజం చెప్పాలంటే.. పెళ్లైన తర్వాత కూడా సామ్ స్టార్ డమ్ తగ్గలేదు! అయితే.. ఇటీవల సినిమాలు తగ్గినట్టు కనిపిస్తోంది. ఇప్పుడు ఈ బ్యూటీ చేతిలో ఒకే ఒక సినిమా ఉంది. దీంతో.. ఆమే తగ్గించిందా? లేక తగ్గించేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 2010లో 'ఏమాయ చేసావే' చిత్రం ద్వారా తెలుగు ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సమంత.. ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత ఈ బ్యూటీ కెరీర్ జెట్ స్పీడ్ లో దూసుకెళ్లింది. అతి తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్ గా మారిపోయిన సామ్.. ఇప్పటి వరకూ అదే ట్రాక్ రికార్డును మెయింటెయిన్ చేస్తూ వచ్చిందనే చెప్పాలి. అయితే.. అగ్రశ్రేణి హీరోయిన్ గా ఉండగానే.. తన మొదటి హీరోనే రియల్ లైఫ్ హీరోగా సెలక్ట్ చేసుకుంది. 2017లో అక్కినేని నాగచైతన్యను పెళ్లి చేసుకుంది సమంత. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించింది. అయితే.. ఇప్పుడు జోరు తగ్గినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు.. ఈ అమ్మడి చేతిలో ఒకే ఒక సినిమా ఉంది. దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'శాకుంతలం' సినిమాలో నటిస్తోంది సమంత. ఈ ప్రేమకావ్యంలో దుష్యంతుడిగా మలయాళ నటుడు దేవ్ మోహన్ నటిస్తున్నారు. ఈ సినిమా తర్వాత సామ్.. ఏ చిత్రంలో నటిస్తోందన్న విషయంలో క్లారిటీ లేదు. పెళ్లైందని తానే సినిమాలు తగ్గించిందా? మేకర్స్ తగ్గించారా? అనేది తెలియట్లేదనే చర్చ సాగుతోంది. మరి దీనిపై సామ్ ఏమంటుందో?

## రెండు బ్లాక్ బస్టర్స్ ఇచ్చినా.. మూడో సినిమాపై క్లారిటీ రావడం లేదే..!



'ఛలో' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వెంకీ కుడుముల.. ఫస్ట్ సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్నాడు. ఈ క్రమంలో రెండేళ్ల తర్వాత 'భీష్మ' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వెంకీ.. బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టాలెంటెడ్ డైరెక్టర్ తదుపరి సినిమా ఎంటనేది ఆసక్తికరంగా మారింది. అయితే 'భీష్మ' సినిమా వచ్చి ఏడాది దాటినా ఈయన మూడో సినిమా గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లకు వెంకీ కుడుముల కథలు వినిపించాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఇద్దరికీ స్క్రిప్ట్స్ కూడా నచ్చాయని.. ఎవరో ఒకరు డేట్స్ ఇస్తే వెంకీ నెక్స్ట్ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుందని టాక్ వచ్చింది. అయితే మరో మూడేళ్ల వరకు ఈ ఇద్దరు స్టార్ హీరోల డేట్లు దొరికేలా కనిపించడం లేదు. మహేష్ 'సర్కారు వారి పాట' సినిమా తర్వాత రాజమౌళి – త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి దర్శకులతో సినిమాలు చేయాల్సి ఉంది. అలానే చరణ్ 'ఆర్.ఆర్.ఆర్' 'ఆచార్య' సినిమాల తర్వాత శంకర్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు. ఈ క్రమంలో సుకుమార్ తో కూడా ఓ ప్రాజెక్ట్ ఉండే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇందంతా చూసుకుంటే రెండు వరుస హిట్స్ అందుకున్న వెంకీ కి.. ఇప్పట్లో మహేష్ – చరణ్ డేట్లు దొరక్కపోవచ్చు. అందుకే వీరి కోసం వెయిట్ చేయకుండా ఓ మీడియం రేంజ్ హీరోతోనే వెంకీ కుడుముల మూడో సినిమా చేసే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇంతకీ ఆ హీరో ఎవరనేది తెలియాల్సి ఉంది.

## 'బాహుబలి' వెబ్ సిరీస్ అసలేం జరుగుతోంది?




టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి రెండు పార్ట్ లు కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ ను దక్కించుకున్న విషయం తెల్సిందే. ఆ రెండు సినిమాల్లో కూడా శివగామి పాత్ర ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఆ పాత్రను బేస్ చేసుకుని బాహుబలి ప్రీక్వెల్ ను తెరకెక్కించాలని నెట్ ఫ్లిక్స్ ముందుకు వచ్చింది. వెబ్ సిరీస్ గా ఈ ప్రీ క్వెల్ కు ప్లా చేశారు. టాలీవుడ్ కు చెందిన ముగ్గురు నలుగురు ప్రముఖ దర్శకులు కూడా ఈ వెబ్ సిరీస్ పై వర్క్ చేశారు. రాజమౌళి కూడా ఆ వెబ్ సిరీస్ కోసం తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వంద కోట్లకు పైగా ఈ వెబ్ సిరీస్ కోసం నెట్ ఫ్లిక్స్ వారు ఖర్చు చేస్తున్నట్లుగా ఆ మధ్య వార్తలు వచ్చాయి. షూటింగ్ దాదాపు రెండేళ్ల క్రితమే ప్రారంభం అయ్యింది. కాని ఇప్పటి వరకు ఎలాంటి అప్ డేట్ లేదు. శివగామి యంగ్ ఏజ్ పాత్రతో ఈ వెబ్ సిరీస్ సాగుతుందని చెప్పుకొచ్చారు. శివగామి యంగ్ ఏజ్ పాత్రను మృనాల్ ఠాకూర్ తో చేయించబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. షూటింగ్ సగానికి పైగా పూర్తి అయిన తర్వాత నెట్ ఫ్లిక్స్ వారు అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకు షూటింగ్ జరిపిన మొత్తం రషెష్ ను కూడా పక్కకు పడేసి మళ్లీ ఫ్రెష్ గా మొదలు పెట్టాలని నెట్ ఫ్లిక్స్ నిర్ణయానికి వచ్చిందట. స్క్రిప్ట్ లో మార్పులు చేర్పులు చేయడంతో పాటు ప్రముఖ రచయితను ఈ వెబ్ సిరీస్ కోసం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నట్లుగా చెబుతున్నారు. మళ్లీ రీ షూట్ కు శివగామి పాత్రను చేసేందుకు మృనాల్ ఆసక్తిగా లేదట. ఆమె ఇతర సినిమాలతో బిజీగా ఉండటం వల్ల డేట్లను ఇవ్వలేను అంటూ తేల్చి చెప్పిందట. దాంతో మళ్లీ యంగ్ శివగామి పాత్రకు గాను మరో హీరోయిన్ ను ఎంపిక చేయాల్సి వచ్చిందని అంటున్నారు. ఈ గందరగోళం మద్య ఈ వెబ్ సిరీస్ ముడి పడేనా.. వెబ్ సిరీస్ ప్రేక్షకుల ముందుకు వచ్చేనా అంటే అనుమానమే అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అడవి శేష్ వదిలిన 'పంచతంత్రం' టైటిల్ లుక్

'పద్మశ్రీ' బ్రహ్మానందం, సముద్రఖని, స్వాతి రెడ్డి, శివాత్మిక రాజశేఖర్, యువ హీరో రాహుల్ విజయ్, 'మత్తు వదలరా' ఫేమ్ నరేష్ అగస్త్య ప్రధాన తారాగణంగా టికెట్ ఫ్యాక్టరీ, ఎస్ ఒరిజినల్స్ సంస్థలు సంయుక్తంగా ఓ సినిమా నిర్మిస్తున్నాయి. హర్ష పులిపాక రచన, దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి అఖిలేష్ వర్ధన్, సృజన్ ఎరబోలు నిర్మాతలు. ఫిబ్రవరిలో పూజా కార్యక్రమాలతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రానికి తాజాగా టైటిల్ ప్రకటించారు. ఈ చిత్రానికి 'పంచతంత్రం' అనే టైటిల్ ఖరారు చేశారు. గురువారం ఉదయం హీరో అడివి శేష్ చిత్ర టైటిల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ ఎరబోలు మాట్లాడుతూ.. "బ్రహ్మానందంగారు, 'కలర్స్' స్వాతి రెడ్డి, శివాత్మిక రాజశేఖర్, సముద్రఖని, రాహుల్ విజయ్, నరేష్ అగస్త్య సినిమాలో నటిస్తున్నారు. సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. 'కలర్ ఫొటో'తో ప్రేక్షకులతో పాటు పరిశ్రమ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు సందీప్ రాజ్ మా చిత్రానికి మాటలు రాయడం సంతోషంగా ఉంది. అలాగే, వరుస విజయాల్లో ఉన్న సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం అందిస్తున్నారు" అని అన్నారు. ఈ చిత్రంతో రచయితగా, దర్శకుడిగా పరిచయమవుతున్న హర్ష పులిపాక మాట్లాడుతూ "ప్రతి జీవికి అవసరమైన పంచేంద్రియాలు.. చూపు, వినికిడి, రుచి, స్పర్శ, వాసన... ఏవైతే ఉన్నాయో వాటి చుట్టూ అల్లుకున్న కథతో ఈ సినిమా తెరకెక్కిస్తున్నాం. ఐదు భావేద్వేగాల మిళితమైన చక్కటి కథ ఇది. యువతరం ఆలోచనలు, వాళ్ల దృక్పథాలకు అద్దం పట్టేలా కథ, కథనాలు ఉంటాయి" అని అన్నారు.





## బుల్లితెరపై నిరాశపరిచిన ఉస్తాద్ హీరో!




ఈ ఏడాది విడుదలైన టాలీవుడ్ మూవీస్ ఒక్కొక్కటిగా బుల్లితెర పై డిజిటల్ స్క్రీన్ పై ప్రసారం అవుతున్నాయి. ఈ ఏడాది సంక్రాంతికి విడుదలై ఫస్ట్ బ్లాక్ బస్టర్ నమోదు చేసిన క్రాక్ మూవీ భారీ వసూళ్లు రాబట్టిన సంగతి తెలిసిందే. అదేవిధంగా ఫస్ట్ టైం టీవీలో ప్రసారమైన క్రాక్ మూవీ.. అదిరిపోయే రేంజిలో 11.7 టిఆర్పీ రేటింగ్ నమోదు చేసింది. రెండోసారి ప్రసారం అయినప్పుడు కూడా 7.52 రేటింగ్ దక్కించుకుంది. అంతేగాక రవితేజ కెరీర్లోనే బెస్ట్ టిఆర్పీ రేటింగ్ తెచ్చిన సినిమాగా క్రాక్ నిలిచింది. అయితే క్రాక్ తో పాటుగా చాలా సినిమాలు థియేట్రికల్ రిలీజ్ అయ్యాయి. వాటిలో అల్లరి నరేష్ నటించిన బంగారుబుల్లోడు సినిమా కూడా ఉంది. ఈ సినిమా టీవీలో ప్రసారమై 2.42 టిఆర్పీ రేటింగ్ వద్ద నిలిచిపోయింది. అలాగే తేజ సజ్జా డెబ్యూ మూవీ జాంబిరెడ్డి మూవీ మొదటిసారి 9.7 టిఆర్పీ రేటింగ్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ ఏడాది విడుదలై టీవీలో ప్రసారమైన మూవీస్ లిస్టులో హీరో రామ్ నటించిన రెడ్ మూవీ కుడా చేరింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయాన్ని అందుకుంది. మరి ఫస్ట్ టైమ్ టీవీలో ప్రసారమైన ఈ సినిమా 5.02 టిఆర్పీ రేటింగ్ నెలకొల్పింది. అంటే రామ్ క్రేజ్ బట్టి చూస్తే 5.02 అనేది తక్కువే అని చెప్పాలి. మరి ఇదివరకు రిలీజైన సినిమాలే ఇప్పటికి ముందువరుసలో ఉన్నాయి. వాటిలో సరిలేరు నీకెవ్వరూ ఫస్ట్ టైం 23.4 రేటింగ్ సెట్ చేసింది. కానీ ఐదోసారి కూడా 6.41 సెట్ దక్కించుకోవడం విశేషం. అలాగే అలవైకుంఠపురంలో 29.4 ప్రతిరోజూ పండగే 15.3 సైరా నరసింహరెడ్డి 11.8 డబ్బింగ్ మూవీ కేజీఎఫ్ 11.9 ఇలా అన్ని ఫస్ట్ టైం రికార్డు బ్రేకింగ్ రేటింగ్స్ సొంతం చేసుకున్నాయి. మరి రామ్ రెడ్ మూవీ ఫస్ట్ టైమే 5.02 రేటింగ్ అంటే అర్థం చేసుకోవచ్చు. మహేష్ సరిలేరు మూవీ ఐదోసారి కూడా 6.41 రేటింగ్ అందుకుంది అంటే రెడ్ మూవీ ఫస్ట్ టైం కూడా అంతలా రాబట్టలేకపోయింది. మొత్తానికి సినిమా అయితే ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ప్రస్తుతం రామ్ లింగుస్వామి దర్శకత్వంలో భారీ కమర్షియల్ మూవీ చేస్తున్నాడు.

## వివాహబంధంతో ఒక్కటైన జ్వాలాగుత్తా - విష్ణువిశాల్..!



స్టార్ సెలబ్రిటీ కపుల్ తమిళ హీరో విష్ణువిశాల్ –ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలాగుత్తాను గురువారం హైదరాబాద్లో ఓ ప్రైవేట్ వేడుకలో వివాహం చేసుకున్నాడు. దాదాపు మూడేళ్లుగా డేటింగ్ లో ఉన్నటువంటి ఈ స్టార్స్ ఇద్దరూ నేటితో వారి సోలో లైఫ్ కు ఫుల్ స్టాప్ పెట్టేసారు. మూడేళ్లుగా డేటింగ్ లో ఉన్నప్పటికీ వీరిద్దరూ ఏడాది క్రితమే వారి ప్రేమను సోషల్ మీడియా వేదికగా బయటపెట్టారు. అప్పటినుండి ఇద్దరూ హాయిగా చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ ఎవరి ప్రొఫెషన్ వారు చూసుకుంటూ లైఫ్ ఎంజాయ్ చేశారు. అయితే ఇటీవలే సోషల్ మీడియాలో జ్వాలాగుత్తా – విష్ణు వారి పెళ్లి ఇన్విటేషన్ కార్డును సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మొత్తానికి అనుకున్నట్లుగానే ఏప్రిల్ 22న హీరో విష్ణువిశాల్ – క్రీడాకారిణి జ్వాలా మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. నిజానికి పెళ్లి తేదీ ప్రకటించినప్పటి నుండే వీరిద్దరూ సోషల్ మీడియాలో సందడి చేస్తూ వచ్చారు. రెండు రోజులుగా వారి ప్రైవేట్ ఎంగేజ్మెంట్ మెహెంది హల్దీ లాంటి వేడుకలకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సెలబ్రిటీ కపుల్ మ్యారేజ్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అలాగే ఈ నూతన దంపతులకు సోషల్ మీడియాలో అటు ఫ్రెండ్స్ ఫ్యామిలీస్ నుండి ఇటు ప్రొఫెషన్ ఇండస్ట్రీ నుండి భారీ ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రేమ వివాహం కదా ఇద్దరూ చాలా హ్యాపీగా కనిపిస్తున్నారు. అసలు విషయం ఏంటంటే.. ఇదివరకే వీరిద్దరికీ వేరే వాళ్లతో పెళ్లి అయిపోయింది. వారితో విడాకులు తర్వాత వీరిద్దరూ పరిచయమై అది కాస్తా ప్రేమగా మారి ఈరోజు ఏకంగా పెళ్లి అయిపోయింది. ప్రస్తుతం విష్ణు పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు.

## పులి పిల్లలతో మెగాహీరో స్పెషల్ పిక్!



మెగాహీరో సాయిధరమ్ తేజ్ ప్రస్తుతం హిట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే సోలో బ్రతుకే సో బెటర్ అనే సినిమాతో డీసెంట్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఇప్పుడు క్రియేటివ్ డైరెక్టర్ దేవాకట్టా దర్శకత్వంలో రిపబ్లిక్ అనే సినిమా చేస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే విడుదలకు సిద్ధం అవుతోంది. ఇటీవలే రిలీజ్ చేసిన రిపబ్లిక్ టీజర్ సోషల్ మీడియాలో మంచి బజ్ క్రియేట్ చేసింది. అలాగే ప్రేక్షకులలో కూడా సినిమా పై అంచనాలు పెంచిందని చెప్పవచ్చు. అయితే తేజ్ సోషల్ మీడియాలో చాలా అరుదుగా పోస్టులు పెడుతుంటాడు. ఈరోజు తేజ్ చాలా స్పెషల్ డే అంటున్నాడు. తాజాగా సోషల్ మీడియాలో ఓ ఫోటో పోస్ట్ చేసాడు. కానీ ఆ ఫోటోలో తేజ్ తో పాటు రెండు పులి పిల్లలు కూడా ఉన్నాయి. అవి తేజ్ పెంచుకునేవే. ఈరోజు ఎర్త్ డే సందర్భంగా తన పెట్ కబ్స్ తో సాయితేజ్ ఫోటో పోస్ట్ చేసాడు. ఫోటోలో రెండు పులి పిల్లలు ఆడుకుంటున్నాయి. పక్కనే తేజ్ కెమెరా వైపు చూస్తూ పోజిచ్చాడు. వాటి పేర్లు లయనల్ లేరోయ్ లుగా తేజ్ తెలిపాడు. ప్రస్తుతం తేజ్ తో పాటు ఆ కబ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా.. రిప బ్లిక్ సినిమాలో ఫస్ట్ టైం తేజ్ కలెక్టర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేష్ హీరోయిన్ గా నటిస్తోంది. రమ్యకృష్ణ జగపతిబాబు కీల కపాత్రల్లో నటిస్తున్నారు. జేభగవాన్ పుల్లారావు సినిమాను నిర్మిస్తున్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com